

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా బలోపేతం కోసం కృషి చేస్తున్న సోదరులకు అభినందనలు

అల్లిపురం, ఆగస్టు 8, ప్రభాతవార్త

వైఎస్సార్‌సీపీ ఉమ్మడి విశాఖ జిల్లాల కోఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డిని సోమవారం ఉదయం విశాఖ నగర వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా వైఎస్ఆర్‌సీపీ సోషల్ మీడియా సోదరుడు సూర్య కోటయాడ కలిశారు. విశాఖ నగరంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా బలోపేతం కోసం కష్టపడుతున్న సోదరుల మిగతా11లో

# ఏపీ అభివృద్ధికి సహకారం కావాలి



## ప్రధాని నరేంద్రమోదీని కోరిన వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరించాలని వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి ప్రధాని మోదీని కోరారు. సోమవారం పార్లమెంట్ కార్యాలయంలో ప్రధాని నరేంద్రమోదీని మిగతా11లో

# మాటతప్పని జగనన్న పాలనకు ఇదే నిదర్శనం

-ప్రత్యర్థి పార్టీ వారికీ ప్రభుత్వ పథకాలు

-లబ్ధిదారు వద్దకు వెళ్లి ఇచ్చిన మంత్రి అమర్‌నాథ్

-జోరువానలోనూ గడప గడపకు అమర్‌నాథ్





కశింకోట (అల్లిపురం), ఆగస్టు 8, ప్రభాతవార్త

ప్రభుత్వ పథకాల మంజూరులో కులం చూడం.. మతం చూడం.. పార్టీ చూడం.. అని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చెబుతున్నా, ప్రత్యర్థి పార్టీలు ఆ మాటలను చులకన చేసి వ్యాఖ్యలు చేస్తున్నాయి. కానీ జగన్మోహన్‌రెడ్డి చెబుతున్న ఆ మాటలు అక్షర సత్యమని ఇక్కడ నిరూపితమైంది. అనకాపల్లి జిల్లా కశింకోట మండలం బుచ్చియ్యపేట గ్రామంలో సోమవారం మంత్రి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందజేస్తున్నారు. మంత్రి అమర్‌నాథ్ ఇలా లబ్ధి పత్రాలు పంపిణీ చేసుకుంటూ వెళుతూ ఒక ఇంట్లో ఉన్నవారు. బయట రాకపోవడాన్ని గమనించారు. వెంటనే ఒక ఇంట్లో ఉన్నవారు బయట రాకపోవడాన్ని గమనించారు. వెంటనే అక్కడున్న వాలంటీర్ని పిలిచి ఈ ఇంట్లో వాళ్ళు ఎందుకు బయటకు రాలేదు అని ప్రశ్నించారు. వాళ్ల రారు సార్ అని అక్కడున్న వారు బదులిచ్చారు. వారికి పథకాలు అందలేదా అని అమర్‌నాథ్ అడిగారు. అందాయి అంటూ వాలంటీర్ బదులిచ్చింది. అయితే వాళ్ళని వెళ్లి పిలవండి.. అంటూ మంత్రి అమర్‌నాథ్ చెప్పడంతో వాలంటీర్ ఆ ఇంట్లో ఉన్న మహిళలు బయటకు తీసుకువచ్చింది. తీరా చూస్తే ఆమెకు పెద్దఎత్తున జగనన్న పథకాలు అందాయని మంత్రి అమర్‌నాథ్ తెలుసుకున్నారు. కొత్తపల్లి సచివాలయం పరిధిలోని ముత్తల దేవికి, వైఎస్ఆర్ జీరో వడ్డీ కింద 1,510 రూపాయలు మంజూరైనాయి. దీనికి సంబంధించిన లబ్ధిపత్రాన్ని మంత్రి ఆమెకు అమర్‌నాథ్ అందజేశారు. దీన్నిబట్టి పార్టీ రహితంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పథకాలను అందజేస్తోందని రుజువైనది. మిగతా11లో

# విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు సర్వం సిద్ధం

## వైఎస్సార్‌సీపీ సభ్యులు విజయసాయిరెడ్డికి రైల్వే మంత్రి హామీ

విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త



విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటుకు సర్వం సిద్ధం చేసినట్టు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. భవన నిర్మాణానికి స్థల సేకరణ కూడా పూర్తయిందని తెలిపారు. జోన్ ఏర్పాటుకు నిధులు కూడా సిద్ధంగా వున్నాయని వివరించారు. సోమవారం రాజ్యసభలో కేంద్రీయ విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లుపై జరిగిన చర్చలో భాగంగా వైఎస్సార్‌సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుపై అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. రైల్వే జోన్ ఏర్పాటుకు సంబంధించిన డీపీఆర్‌ను ఆమోదించినట్టు మంత్రి తెలిపారు. అంతకుముందు బిల్లుపై విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, రైల్వేకు సంబంధించి రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలపై రైల్వే మంత్రికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో భాగంగా విశాఖ కేంద్రంగా ప్రకటించిన సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటును వేగవంతం చేయాలని కోరారు. రైల్వే మంత్రిత్వశాఖ వద్ద మూడు సంవత్సరాలుగా డీపీఆర్ పెండింగ్‌లోనే వుందని ఆయన పేర్కొన్నారు.

### ఏపీలో రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలి

విశాఖ కేంద్రంగా ఏర్పాటు చేయనున్న సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌లో రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని విజయసాయిరెడ్డి మంత్రిని కోరారు. దేశంలో మొత్తం 21 రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డులు ఉన్నా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు లేదన్నారు. దీంతో ఉద్యోగార్థులు రైల్వే పరీక్షల కోసం పక్క రాష్ట్రంలోని సికింద్రాబాద్‌కు వెళ్లాల్సి వస్తోందని ఆయన పేర్కొన్నారు.

### భారతీయ రైల్వే ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే వ్యవస్థ

భారతీయ రైల్వే ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే వ్యవస్థ అని విజయసాయిరెడ్డి వివరించారు. 68 వేల కిలోమీటర్ల రైల్వే లైన్లు ఉన్నాయని, ప్రతి రోజు 21 వేల ట్రైన్లు నడుస్తున్నాయని పేర్కొన్నారు. దేశంలో 7,350 రైల్వే స్టేషన్ల నుంచి ప్రతీరోజు 2.2 కోట్ల మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని ఆయన తెలిపారు. రోజుకు 30 లక్షల టన్నుల సరుకు రవాణా జరుగుతుందని వివరించారు. ఇంతటి గొప్ప వ్యవస్థకు సారథ్యం వహిస్తున్న రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ఆయన అభినందించారు.

### రైల్వేలో 2.97 లక్షల ఉద్యోగాల ఖాళీలు

రైల్వేలో 2.97 లక్షల ఉద్యోగాలు ఖాళీగా వున్నాయని, వీటిని యుద్ధ ప్రాతిపదికన భర్తీచేయాలని విజయసాయిరెడ్డి కోరారు. 2020-21లో 9529 ఖాళీలు భర్తీచేయగా, 2021-22లో 10,637 ఖాళీలు మాత్రమే భర్తీ చేశారని పేర్కొన్నారు. ఈ లెక్కన మొత్తం ఖాళీలు భర్తీ చేసేందుకు 30 ఏళ్ళు పడుతుందన్నారు. 2019లో రైల్వే ఉద్యోగాల భర్తీ కోసం జారీచేసిన నోటిఫికేషన్ ద్వారా అభ్యర్థుల నుంచి మిగతా11లో

# ప్రతి ఇంటికి జాతీయ జెండాను అందించాలి

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లకు 'గ్రేటర్' కమిషనర్ డాక్టర్ లక్ష్మీశ ఆదేశం



విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త

'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'లో భాగంగా జీవీఎంసీ పరిధిలో ప్రతి ఇంటికి భారత జాతీయ జెండా అందాలని కమిషనర్ డాక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సోమవారం జీవీఎంసీలోని ఆయన ఛాంబర్ నుంచి అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, యుసీడీ పీడీ పాపునాయుడు, డీసీఆర్ ఫణిరాం, అన్ని జోనల్ కమిషనర్లు, ఏపీడీలు, సీఓలు, ఆర్పీలు, సచివాలయ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం 'హర్ గర్ తిరంగా' కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుదన్నారు. దీనిలో భాగంగా ప్రతి ఇంటికి భారత జాతీయ జెండాలు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఇప్పటికే ప్రతి జోన్‌కు జెండాలను పంపిణీ చేశామని, వాటిని ప్రతి వార్డు సచివాలయాలకు పంపి, కార్యదర్శులు, వాలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి అందించి దానిని యాప్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ నెల 13, 14వ తేదీల్లో సెలవు దినాలు కారణంగా, ఆ రెండు రోజుల్లో అధికారులు, సిబ్బందికి సెలవు మంజూరు చేయరాదని ఆదేశించారు. జోనల్ మిగతా11లో

# వచ్చే 48 గంటల్లో బంగాళాఖాతంలో వాయుగుండం

## ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాలకు చేరువలో అల్పపీడనం

## పశ్చిమ వాయువ్య దిశగా పయనం - వాతావరణ శాఖ వెల్లడి

విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త



ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాల వెంబడి బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ అల్పపీడనం రానున్న 48 గంటల్లో వాయు గుండంగా మారే అవకాశ మున్నట్టు తెలిపింది. ఇది ఒడిశ్శా, చత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ వాయవ్య దిశగా కదిలే అవకాశమున్నట్టు పేర్కొంది. మంగళ వారం ఉత్తరాంధ్రలో అక్కడక్కడా భారీ నుంచి అతిభారీ వర్షాలు, కురుస్తాయన్నారు. మంగళవారం, బుధవారాలు రాష్ట్రంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. బుధవారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవొద్దని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

# మన్యంలో ఆదివాసీల జీవనం దయనీయం..!

## 75 యేళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో..సంవత్సరాలు గడుస్తున్నా.. విద్యా, వైద్యం, తాగునీరు ఆదివాసీలకు అందని ద్రాక్షే- రహదారి సౌకర్యాలకు నోచుకోని ఆదివాసీలు - మారుమూదివాసీ గ్రామాల్లో దుర్భరజీవితం గడుపుతున్న ఆదివాసీలు- ఆదివాసీ మహిళ గర్భందాల్చితే బిడ్డ పుట్టేవరకూ ఆ మహిళలు కష్టాలే- ఢోలీ మోతలు.. సకాలంలో వైద్యం అందకపోతే పరలోకానికే: నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

పాడేరు, ఆగస్టు 8,ప్రభాతవార్త



భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్దించి 75 సంవత్సరాలు గడిచినా.. పాలకులు.. ప్రభుత్వాలు ఎన్ని మారుతున్నా మన్యంలో ఆదివాసీల జీవన చిత్రం దయనీయంగానే ఉందనే చెప్పాలి.సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతున్న ఈ కాలంల్లోనూ కాలినడక, గుర్రాలపైనే ప్రయాణాలు సాగించాల్సి పరిస్థితులు ఆదివాసీల్లో ఉంది. వైద్య రంగం అభివృద్ధి చెందుతున్నా గిరిజనుల మాత్రం మలేరియా..డయేరియా..డెంగ్యూ జ్వరాలు ఏ ఇతర వ్యాధులు వచ్చినా ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు అల్లూరి జిల్లా మన్యంలో నెలకొని ఉన్నాయి. ఆదివాసీల అభివృద్ధికి కోట్లాది మిగతా11లో



# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు మంజూరుకు కృషి చేస్తా

## రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్

కశింకోట ఆగస్టు 8, ప్రభాతవార్త

అనకాపల్లి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల మంజూరుకు కృషి చేస్తానని రాష్ట్ర మౌళిక సదుపాయాల, పెట్టుబడులు, పారిశ్రామిక, ఐటి శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. సోమవారం అనకాపల్లిలో రోటరీ క్లబ్‌లో నియోజకవర్గ స్థాయి విలేకరులతో ఆత్మీయ సమావేశం మంత్రి మిగతా11లో

# పరవాడ ఇండస్ట్రియల్ పార్కులో అగ్నిప్రమాదం

## -ఫెర్రో ప్లాస్టిక్ పరిశ్రమలో ఎగిసిపడిన అగ్నికీలలు - ఇద్దరికి గాయాలు - ఒకరి పరిస్థితి విషమం




పరవాడ, ఆగస్టు 8 ప్రభాతవార్త

కొద్దిపాటి అనుమతులు తీసుకుని పరిశ్రమల్లో రక్షణ చర్యలు తీసుకోకుండా నడుపుతున్న పరిశ్రమల్లో అగ్నిప్రమాదాలు జరిగి వాయు కాలుష్యం బారిన పడుతోంది. పరవాడ పారిశ్రామిక ప్రాంతం సోమవారం ఉదయం స్థానిక ఇండస్ట్రీయల్ పార్కులో సరైన రక్షణ చర్యలు లేకుండా ఉత్పత్తి చేస్తున్న ఫెర్రో ప్లాస్టిక్ పరిశ్రమలో తారులో కలపడానికి ప్లాస్టిక్ నుంచి ఆయిల్ తీసే క్రమంలో బాయిలర్ వద్ద మంటలు అంటుకుని భారీ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకరి శరీరంలో ఎక్కువ శాతం మంటలకు కాలిపోయి విషమంగా మారింది. మరో ఒకరికి చిన్నపాటి గాయాలు కాగా అతన్ని ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు మేరకు ఏపిఐఐసి ఇండస్ట్రీయల్ పార్కులో ప్లాటు నెం142లో ఉన్న ఫెర్రో ప్లాస్టిక్ పరిశ్రమలో ప్లాస్టిక్ నుంచి ఆయిల్ తీసే క్రమంలో అక్కడ పనిచేస్తున్న అస్సాం రాష్ట్రంకు చెందిన కార్మికుడు నూరి అసిల్ అనే వ్యక్తికి శరీరం కాలి తీవ్ర గాయాలు అయ్యాయని మిగతా11లో

# ఆబ్కారీ మామూళ్లు

## - ఏటీఎంలుగా మారిన బార్లు - ఉదయం 6 గంటలకే మద్యం విక్రయాలు - అర్ధరాత్రి 2 గంటల వరకు విక్రయాలు - పట్టించుకోని ఎక్సయిజ్ అధికారులు -21 ఏళ్ళ లోపు వారికి మద్యం అమ్మకాలు - చూసీచూడకుండా వదిలేయడానికి అధికారులకు నెలనెలా ముడుపులు ?- నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు : ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

మద్యం అమ్మకాలలో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు చేపట్టాల్సిన ఆబ్కారీ శాఖ అధికారులే మామూళ్ల బాట పడుతున్నారు. మీ ఇష్టం వచ్చినట్టు చేసుకోండి. మేం అడగం..! మాట్లాడం..! అంటూ మద్యం వ్యాపారులకు భరోసా కల్పిస్తున్నారు.. సాక్షాత్తు ఆబ్కారీశాఖా అధికారులే అక్రమార్జనకు పెద్ద అండగా నిలబడడంతో ప్రజలకు కిక్కు అమ్మే వ్యాపారాలు (మద్యం వ్యాపారాలు) రెచ్చిపోతున్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన నిబంధనలకు తుంగలోకి తొక్కి అక్రమ వ్యాపారాలకు తెర తీస్తున్నారు.. ఎక్సైజ్ చట్టం అమలు చేయాల్సిన అధికారులు ముందుగానే వ్యాపారుల నుంచి మామూళ్లు తీసుకోవడంలో చూసి చూడనట్టు స్తబ్ధుగా ఉండిపోతున్నారు. ఇటు ఆబ్కారీ, అటు మద్యం వ్యాపారుల తీరు కారణంగా ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది.

### మీ ఇష్టం వచ్చినట్టు చేసుకోండి..





విశాఖ జిల్లాలో 126 బార్లుకి గాను 99 పథబార్లను రెన్యూవల్ చేసుకోగా కొత్తవి 21 బార్స్ అందుబాటులోనికి వచ్చాయి. మిగిలిన ఆరు బార్లు ఫిల్ అవ్వాల్సి ఉంది. ఇంకా మిగిలిన 15 ఫైవ్ స్టార్ హోటల్స్, 5 క్లబ్స్, 2 మైక్రో బ్రేవరీస్‌లో మొత్తం కలిపి ప్రభుత్వానికి 77 కోట్ల 50 లక్షలు లైసెన్సులు, బీడ్స్, నాన్ రిఫండబుల్ రూపాల్లో ఆదాయం సమకూరింది. మద్యం వ్యాపారాలకు ప్రభుత్వం నుంచి అనుమతులు పొందిన వాళ్ళందరూ తప్పనిసరిగా నిబంధనలకు అలా చేయని వారిపై ఆబ్కారీ శాఖా అధికారులు దృష్టి సారించి చర్యలు చేపట్టాలి కానీ మిగతా11లో

# పెందుర్తిలో దారుణం

## వృద్ధ దంపతుల హత్య...!- మిస్టరీని చేధించడానికి రంగంలోకి పోలీసులు

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త



విశాఖ నగరంలో దారణం చోటు చేసుకోంది. వృద్ధ దంపతులను దారుణంగా మారణాయుధాలతో హతమార్చారు. పెందురి _లో జరిగిన జంట హత్యల మిస్టరీని చేధించడానికి స్పెషల్ టీమ్స్ రంగంలోనికి దిగాయి. వివర్లాల్లోకి వెళ్తే పెందుర్తి మిగతా11లో

## వైవిసుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మహిళలు



పాయకరావుపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త

టిడిడి బోర్డుచైర్మన్ ఉత్తరాంధ్రారీజన్ కోఆరి నేటర్ వైవిసుబ్బారెడ్డిని పలువురు మహిళలు మర్యాదపూర్వకంగా కలిసారు. విశాఖపట్నంలో మహిళానాయకులతో పాటూ సింహాచలం దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితులు జనపరెడ్డి శేషారత్నం, నామవరం పిఎసిఎస్అధ్యక్షురాలు సుందరీలత, సైతార్‌పేట లక్ష్మి, సీనియర్‌మహిళానాయకురాలు పీలవెంకటలక్ష్మి, అనకాపల్లికి చెందిన లక్ష్మి తదితరులు ఉన్నారు.

## ఘనంగా క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవం



అరకులోయ, ఆగస్టు 8 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ 1,2, చరిత్ర విభాగం ఆధ్వర్యంలో ఆజాద్ కా అమృత్ మహోత్సవంలో భాగంగా క్విట్ ఇండియా డేను ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా స్వాతంత్ర్య ఉద్యమంలో వివిధ ఘట్టాలను, స్వాతంత్ర్య సమర యోధుల చరిత్రను తెలియజేసే చార్ట్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భరత్ కుమార్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో ముఖ్య ఘట్టం క్విట్ ఇండియా ఉద్యమమని, స్వాతంత్ర్య కోసం పోరాడిన మహనీయులను మరవరాదన్నారు. వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతో మంది వీర నారీమణులు పాల్గొన్నారన్నారు. ఎస్ఎస్ఎస్ పీఓ, చరిత్ర అధ్యాపకులు వై. విజయలక్ష్మి మాట్లాడుతూ డు ఆర్ డై అనే నినాదం ద్వారా ఈ ఉద్యమాన్ని గాంధీజీ అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లారన్నారు. ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా.పి.కొండబాబు, అధ్యాపకులు డా.కె.పుష్పరాజు, పి.సుందరీరాణి, ఎస్.రాజు, కె.గోపాలకృష్ణ, జి.సంధ్య, ఎస్. అన్నపూర్ణ, పి.శోభన్, పి.ప్రవీణ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఆజాద్ కా అమృత్ మహోత్సవంలో భాగంగా కళాశాల ప్రాంగణంలో విద్యార్థినీ, విద్యార్థులతో భారతదేశం యొక్క ఆకృతిని ఏర్పాటు చేశారు.

## దళిత క్రైస్తవుల సమస్యలపై ముఖ్యమంత్రికి వినతి



పాయకరావుపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త

మానవుడు స్వేచ్ఛాస్వాతంత్రాలతో జీవించాలని భారతరాజ్యాంగంలో బాబాసాహెబ్ అంబేధ్కర్ కల్పించిన హక్కులను కాలరాస్తున్నారని ఈవిషయంలో దళితక్రైస్తవులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయని దళితక్రైస్తవుల సమస్యలపట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందచేసినట్లు దళితసైక్యూలరిస్టు వాకపల్లి వెంకటేశ్వర్లు తెలియచేసారు. సోమవారం పాయకరావుపేట బ్రిడ్జి వద్ద ఉన్న చర్చివద్ద స్థానిక విలేఖరులతో ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దళితక్రిస్టి యన్‌లు వేరని చర్చిలకువెళ్ళే దళితులు వేరన్నారు. చర్చిలకు వెళ్ళినంతమాత్రాన దళితులు క్రిస్టియన్‌లు కారన్నారు. దళితులకు అవసరమైన ధృవపత్రాలు ఇచ్చే ఈవిషయంలోఅధికారులు చాలా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. 1998ఆంధ్రప్రదేశ్ సోషల్‌వెల్ఫేర్‌సెక్యులర్ మెమో క్లాస్8 దీంతోపాటు 3అలాగే 4పేరాలను తక్షణం తొలగించాలనితెలిపారు. దళితక్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలపై చిత్తశుద్ధితో పరిష్కరించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందచేసినట్లు వెంకటేశ్వర్లు ఈసందర్భంగాతెలియచేసారు. ఈకార్యక్రమంలో దళితసైక్యూలరిస్టులు పిప్రకాష్, సిహెచ్‌సాల్మన్, డిసూర్యనారాయణ, టిరమణ తదితరులు పాల్గొన్నారు.

## సేవాకార్యక్రమాలతో నిరుపేదలకు నగేష్ చేయూత




పాయకరావుపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త

సేవాకార్యక్రమాలతో నిరుపేదలకు తోటనగేష్ చేయూతను అంది ంచడం అభినందనీయ మనిజనసేనసీనియర్ నాయకులు జిసిఆర్ పౌండేషన్ అధ్యక్షులు గెడ్డంబుజ్జి తెలిపారు. నగేష్ జన్మదినవేడుకలలో భాగంగా ఆడంబరాలకు పోకుండా నిరుపేద నిర్భాగ్యులకు ఉచితకంటివైద్యశిబిరం ఏర్పాటుద్వారాఅవసరార్దులకు ఆపరేషన్‌లు చేయించడం వంటి నగేష్ చేస్తున్న సేవలు బహుప్రశంసనీయమన్నారు. సోమవారంతోటనగేష్ ఇంటివద్ద జనసేనపార్టీ నాయకులు సర్పంచ్‌లు, ప్రజాప్రతినిదులు బీజేపీపార్టీనాయకులు కార్యకర్తలు అభిమానులతో సందడివాతావరణం నెలకొంది. పార్టీలకు అతీతంగా అంతా శుభాకాంక్షలు తెలియచేసారు. న్యూహోప్ పౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ మంచానాగమల్లేశ్వరి పుష్పగుచ్ఛాన్ని నగేష్ చేతికి అందించారు. నగేష్ స్వతహాగా సేవలు అందిస్తునే ఉంటారని నాగమల్లేశ్వరి అన్నారు. నగేష్ వీరాభిమాని బీజేపీ సభ్యులు ఇంజరపుసూరిబాబు నగేష్ రూపకచిత్రాన్ని అందించారు. అలాగే గజమాలను నగేష్ మెడలో వేసారు. హైమాకంటివైద్యనిపుణులు డాక్టర్ శివరాజకుమార్‌చే ఉచిత కంటివైద్యశిబిరం నగేష్ ఏర్పాటుచేసారు. ఈశిబిరంద్వారా అత్యధికసంఖ్యలో అవసరార్దులకు ఉచితంగా వైద్యసేవలు అందాయి. అనేకమంది కంటివైద్యపరీక్షలు చేయించుకున్నారు. ఆపరేషన్లు అవసరమైన వారికి చేయించడం జరుగుతుందని నగేష్ అన్నారు. అలాగే కేంద్రసర్కారు జీవనజ్యోతి భీమాపథకంలో భాగంగా 50రుపాయలు చెల్లిస్తే సాధారణమృతికి 2లక్షలుప్రమాదంలో చనిపోతే 5లక్షలు ఈపథకంలో భాగంగా అందించడం జరుగుతుందని దీంతోఅంతా ఈపథకంలో తమపేర్లు నమోదుచేయించుకోవాలని కోరారు. ఇప్పటికి పేటలో 2వేలమందికిచేయడం జరిగిందని నగేష్ ఈసంధర్భంగా తెలియచేసారు.

## ఫ్రెండ్స్ ఫరెవర్ సౌజన్యంతో లక్కవరంలో ఉచిత వైద్యశిబిరం



చోడవరం, ఆగస్టు 8, ప్రభాతవార్త

చోడవరం మండలం లక్కవరంలో ఫ్రెండ్స్ ఫరెవర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గుండె, ఎముకలు, దతాలు, కంటి సమస్యలు తోపాటు జనరల్ ఫిజీషియన్ ఉచితంగా వైద్యం అందించారు. కిమ్స్ ఐకాన్ ఆసుపత్రి నుంచి వైద్యులు ఈ శిబిరంలో పాల్గొని రోగులకు వైద్యసేవలందించారు. సుమారు 300మంది ఈ శిబిరానికి హాజరై వైద్యం పొందారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం వారికి మందులు కూడా ఉచితంగా అందించారు. లక్కవరంలో ఇటువంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## 10న ఐఐసిల ప్రాంతీయ సమావేశం

ఏయూ, ఆగస్టు 8, ప్రభాతవార్త

ఆంధ్రా యూనివర్సిటీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసి) ఏఐసిటిఈ, మినిస్ట్రా ఆఫ్ ఎడ్యుకేషన్‌తో పాటు ప్రభుత్వం భారతదేశం, ఇనిస్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ప్రాంతీయ సమావేశాన్ని ఈనెల 10న డాక్టర్ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహిస్తోంది. ప్రాంతీయ సమావేశం లక్ష్యం ఉన్నత విద్యాసంస్థల ఐఐసి యొక్క జ్ఞానం, అనుభవాన్ని పంచుకోవడం, విద్యార్థులలో ఆవిష్కరణ, వ్యవస్థాపకత సంస్కృతిని పెంపొందించడం ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి 160 సంస్థల నుంచి దాదాపు 400 మంది పాల్గొనబోతున్నారని ఏయూ ఐఐసి ప్రెసిడెంట్ ప్రొఫెసర్ హెచ్ పురుషోత్తం, వైస్ ప్రెసిడెంట్ రవిఈశ్వరరావు తెలిపారు. పాల్గొనే ఐఐసి సంస్థలు ఒక్కొక్కటి లేదా ఐఐసి సంస్థ యొక్క విజయాలు, ప్రభావాలను హైలైట్ చేస్తూ 75 పోస్టర్‌లను ప్రదర్శిస్తాయి. అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) చైర్మన్ ప్రొఫెసర్ అనిల్ సహస్రబుధే ముఖ్యఅతిధిగా హాజరుకానున్నారు. ఈ సమావేశానికి ఏయూ వీసీ ప్రొఫెసర్ పివిజీడీ ప్రసాదరెడ్డి అధ్యక్షత వహించారు. ఇతర ఆహ్వానిత వక్తలు ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి కృష్ణమోహన్, విద్యా మంత్రిత్వ శాఖ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డా.అభయ్‌జేరే అసిస్టెంట్ ఇన్నోవేషన్ డైరెక్టర్ దీపన్‌షాహు ఎండి ఫౌండేషన్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ (ఎఫ్ఐటిటి) ఢిల్లీ డాక్టర్ అనిల్‌వలీ, ఎంఒఈ ఇన్నోవేషన్ సెల్ నుంచి స్టార్ట్ ఆప్ ఫెలో ఉదయన్ మౌర్య సమావేశానికి హాజరయ్యే ప్రతినిధులలో వివిధ హెచ్‌ఈఎల్‌లు ఐఐసి కోఆర్డినేటర్లు, ఫ్యాకల్టీ కూడా ఉంటారు. మీట్ రెండు ఓరియంటేషన్ సెషన్‌లతో ప్రారంభమవుతుంది. హెచ్ఐఎల్‌ల నాణ్యత భాగస్వామ్యం ద్వారా ఐఐసి మోడల్‌పై ప్రభావం సెషన్, ఎంఐసి ఏఐసిటిఈ యొక్క ఐ అండ్ ఈ ఇనిషియేటివ్‌లపై పాలసీ అవగాహన న్యాయవాద సెషన్ ఓరియంటేషన్ సెషన్‌ల తర్వాత ఎంగేజింగ్ రీజినల్ ఎకోసిస్టమ్ ఎనేబుల్స్ పై రౌండ్ టేబుల్ సమావేశం ఉంటుంది. దీనికి ఇంక్యుబేటర్లు, యాక్సిలరేటర్లు, పెట్టుబడిదారులు, కార్పొరేట్లు, పరిశ్రమ సంఘాలు విశ్వవిద్యాలయాలు ప్రభుత్వ సంస్థలు ఆర్అండ్ డి సంస్థలు హాజరవుతాయి. మధ్యాహ్నం సెషన్‌లు నాలుగు సాంకేతిక సెషన్‌లుగా విభజించబడ్డాయి. ఐఅండ్ ఈ పర్యావరణ వ్యవస్థను సృష్టించడం, కొనసాగించడం, హెచ్‌ఈఎల్ లలో కార్యాచరణ ప్రణాళికలను దృశ్యమానం చేయడం అభివృద్ధి చేయడం బెంచ్‌మార్కింగ్, హెచ్‌ఈఎల్‌లలో ఐ అండ్ ఈ ఎకోసిస్టమ్ ను కొలవడం, ఇంపాక్ట్ క్రియేషన్, ఐపి, టెక్నాలజీ బదిలీ ఈవెంట్‌లో ప్రదర్శించబడిన 5 ఉత్తమ పోస్టర్‌ల ప్రకటన మరియు గుర్తింపుతో ఈవెంట్ ముగుస్తుంది.

## పంచాయితీ కార్యదర్శులతో ఎంపీడీఓ సమావేశం



పాయకరావుపేటరూరల్, ఆగష్టు 8 ప్రభాతవార్త

పాయకరావుపేట ఎంపీడీఓ చంద్రశేఖర్ సోమవారం వైద్యులు, పంచాయితీ కార్యదర్శులతోప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రయారిటీ బిల్డింగ్‌లు పూర్తిచేయాలని సీజనల్‌సర్వే శతశాతం చేయాలంటూ ఆదేశించారు. వ్యాదులు ప్రభలకుండా తీసుకోవాల్సి నజాగ్రత్తలపై ప్రజలకు అవగాహనా సదస్సులు ఏర్పాటుచే యాల న్నారు. గ్రామపంచాయితీల్లోప్రతిరోజూ రోజువారీ కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ప్రతీగ్రామంలోనూ జగనన్నస్వచ్ఛసంకల్పం అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో పారిశుద్యపనులు చేపట్టాలని తెలిపారు. ఈసమావేశంలో వైద్యులు, పంచాయితీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

## పరవాడ తహశీల్దార్‌గా ప్రకాశరావు బాధ్యతల స్వీకరణ



పరవాడ, ఆగష్టు8, ప్రభాతవార్త

స్థానిక మండల తహశీల్దార్‌గా వి.ప్రకాశరావు పదవీ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంకు చేరుకున్న తహశీల్దార్ ప్రకాశరావుకు కార్యాలయ సిబ్బంది స్వాగతంపలికారు. మండల తహశీల్దార్‌గా భాద్యతలు స్వీకరించిన ప్రకాశరావు ఇప్పటి వరకు ఏఎస్ఆర్ జిల్లా పాడేరు మండలంలో పనిచేసి ఇటీవల జరిగిన బదిలీల్లో పరవాడ మండలానికి బదిలీ అయ్యారు.కాగా పాడేరుకు నూతన తహశీల్దార్ వచ్చె వరకు అక్కడి జిల్లా కలెక్టర్ ప్రకాశరావును వెంటనే రిలీవ్ చెయ్యకపోవడంతో పరవాడ మండల తహశీల్దార్ పోస్టు ఇప్పటి వరకు ఖాళీగా ఉంది. తాత్కాలికంగా అచ్యుతాపురం తహశీల్దార్ శ్రీనివాసరావును నియమించిన అచ్యుతాపురంలో పనిఒత్తిడి కారణంగా తహశీల్దార్ శ్రీనివాసరావు పరవాడ మండలంపై దృష్టిసారించ లేకపోయారు.గతంలో ఇక్కడ పనిచేసిన తహశీల్దార్ బి.వి రాణి సాధారణ బదిలీల్లో చీడికాడ మండలానికి బదిలీ అయిన సంగతి తెల్సిందే. ఎట్టకేలకు పాడేరు జిల్లా కలెక్టర్ తహశీల్దార్ ప్రకాశరావును అక్కడి నుండి రిలీవ్ చేయడంతో పరవాడ తహశీల్దార్‌గా విధుల్లో చేరారు.

## కేంద్ర బీసీ కమిషన్ సెక్రటరీకి వినతి



గాజువాక, ఆగష్టు8, ప్రభాతవార్త.

రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహరావు ఆధ్వర్యంలో ఢిల్లీలో కేంద్ర బీసీ కమిషన్ సెక్రటరీ రాజీవ్‌రంజన్ ఐఎఎస్‌ని కలిసి శ్రీకృష్ణదేవరాయ సంక్షేమ సేవా సంఘం ఉపాధ్యక్షులు కరణంరెడ్డి నరసింగరావు, ఉత్తరాంధ్ర తూర్పుకాపు సంఘం అధ్యక్షులు గొర్లె శ్రీనివాస్ వివిద జిల్లాల నుండి వచ్చిన సరిపిడకల రామారావు, బలజ్యోతి మూర్తి, మేరగని ప్రసాద్, రాష్ట్ర నాయకులు వంజారపు దేవీప్రసాద్, కోటకోటి ప్రసాద్ తదితరులు కలిసి వినతిఆపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వివిద జిల్లాల్లో వృత్తిరిత్యా నివాసం ఉంటున్న 20లక్షల మంది తూర్పుకాపులకు ఎటువంటి షరతులు లేకుండా ఉత్తరాంధ్ర జిల్లాలలో ఉంటున్న తూర్పూకాపులకు ఇస్తున్న బీసీ-డి ఒబీసీ సర్టిఫికేట్లును రాష్ట్రంలో గల మిగతా 10జిల్లాలలో ఉంటున్న వారందరికీఇవ్వాలని కోరుతూ రాష్ట్రాల విప్ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు దృష్టికి తీసుకొని వెళ్లి వినతిపత్రం ఇచ్చిన వెంటనే స్పందించి సంభందిత కేంద్ర బీసీ సంస్థ అధికారుల వద్దకు స్వయంగా ఎంపీ తీసుకొని వెళ్లి ఎన్నో ఏళ్లగా ఉన్న సమస్యను వెంటనే పరిష్కరించాలని చెప్పినందుకు తమ చిరకాలవాంచను నెరవేరుస్తున్నందుకు రాష్ట్ర తూర్పు కాపు సంఘం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జోరువానలో సైతం వార్డులో పర్యటించిన గుడివాడ లతీష్



గాజువాక, ఆగష్టు8, ప్రభాతవార్త.

జోరువానను సైతం లెక్కచేయకుండా సోమవారం 68వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో డైరీ క్వార్టర్స్‌ను వార్డు వైసీపీ ఇంచార ఇజ గుడివాడ లతీష్ పర్యటించారు. డైరీ కాలుష్యం, చెరువు అభివృద్ధి గురించి గ్రామ ప్రజలతో, పార్టీ పెద్దలతో చర్చించడం జరిగింది. త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తామని లతీష్ చెప్పారు.

## శిష్టకర్ణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



గాజువాక, ఆగష్టు8, ప్రభాతవార్త.

గాజువాక శిష్టకర్ణ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు గాజువాక లయన్స్ క్లబ్‌లో జరిగాయి. ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా సభ్యులందరి సమక్షంలో నిర్వహించారు. ముఖ్య అతిధులుగా విచ్చేసిన స్టీల్ ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ దశమంతరావు, ఆదినారాయణరావు, డాక్టర్ కళ్యాణ్, మంత్రి జగదీష్ ప్రసాద్, డీవీఎస్ఎస్ కృష్ణకుమార్, పీవీటీ రమణారావు, జగ్గుమంత్రి నరసింగరావు, ఎన్.వెంకటేశ్వరరావు, కె.గౌరీప్రసాద్‌ల సమక్షంలో మంత్రి జగదీష్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. నూతన అధ్యక్షులుగా బలివాడ సత్యారావు, ప్రధాన కార్యదర్శిగా బాసంగి తిరుపతిరావు, కోశాధికారిగా బి.కూర్మారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మణిపాత్రుని సత్యనారాయణ, అడిషనల్ కార్యదర్శిగా కరకవలస ప్రసాద్, ఇతర కార్యవర్గ సభ్యులు ఎల్‌వీ రమణమూర్తి, ఎం.సుబ్రమణ్యప్రసాద్, బెహరా విజయ, మంత్రి సత్యారావు, గర్భాం విజయలక్ష్మీ, మంత్రి శ్రీనివాస్, డబ్బీరు శ్రీకాంత్, బి.విజయలక్ష్మీ, జి.జయలక్ష్మీ, కరకవలస శ్రీహరి, డీఎల్‌డీ హరికుమార్, తారకేసు మణి భూషణరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## వెంటనే చెత్త పన్ను రద్దు చెయ్యాలి



గాజువాక, ఆగష్టు8, ప్రభాతవార్త.

గాజువాక తెలుగు యువత అధ్యక్షుడు బలగ బాలునాయుడు అధ్యక్షతన వార్డు పరిధి గొంతివానిపాలెం సచివాలయం వద్ద జరిగిన చెత్త పై పన్ను వ్యతిరేక నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ హాజరయి మాట్లాడుతూ ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా చెత్తపై పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిచరిత్రలో నిలిచిపోతారని ఏద్దేవా చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బాలునాయుడు మాట్లాడుతూ వార్డు పరిధిలోని ఆదర్శస్కూల్ వద్ద రోడ్డు శిధిలమై నెలలు గడుస్తున్నా స్థానిక కార్పొరేటర్ పట్టించుకోకపోవడం శోచనీయమని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చెరుకూరి నాగేశ్వరరావు, సింగూరు ఆనంత్, పంచదార్ల ఉగ్రం, నంబారు పెద దేవుడు, గొలగాని రమణ, వాసు, ప్రభాకర్, పెంటారావు, పంపన శ్రీను, వియ్యపు నరేష్, లక్ష్మీ నారాయణ, సత్తిరాజు, శ్రీనివాస్, రాణి, భవాని, జ్యోతి, ప్రమీల, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకున్న అధికారులు

వార్త ప్రభావం



గాజువాక, ఆగష్టు8, ప్రభాతవార్త.

జీవీఎంసీ 87వ వార్డు బొట్టవానిపాలెంలో రాజకీయ నాయకుల కనుసన్నల్లో టీపీఓ అనే కథనంతో అక్రమ నిర్మాణం పై వచ్చిన కథనానికి జీవీఎంసీ ఉన్నతాధికారులు స్పందించారు. వెంటనే అక్రమ అదనపు నిర్మాణం తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో అక్రమ అదనపు నిర్మాణం పై జీవీఎంసీ అధికారులు స్పందించి చర్యలు తీసుకున్నారు.

## 9న స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా

నర్సీపట్నం, ఆగష్టు 8, ప్రభాతవార్త

ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా ఇండస్ట్రియల్ కస్టమైజ్ స్కిల్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఇన్స్టాకర్డ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఫ్లిప్కార్ట్) కంపెనీతో ఈ నెల 9వ తేదీన గాజువాక ఆటోనగర్ డీ బ్లాక్ లో వున్న ఫ్లిప్కార్ట్ ఆఫీస్ దగ్గర ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సాయి కృష్ణ చైతన్య తెలిపారు. పదో తరగతి నుంచి ఏదైనా డిగ్రీ, ఎని డిప్లమా, ఎని ఐటీ, ఎనీ ఇంటర్ వుండి 18-45సంవత్సరాల వయసు మధ్య ఆసక్తి కలిగి ద్విచక్ర వాహనం వున్న యువకులు డెలివరీ బాయ్స్ పొజిషన్ 9గంటలకు హాజరు కావాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ తోపాటు ఎల్ఎల్ఆర్ వున్న యువకులకు వాళ్ల స్కిల్ బట్టి మంచి వేతనం నిర్ణయించబడుతుందని తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువత అప్‌డేటెడ్ రెస్యూమ్ మరియు సర్టిఫికెట్స్ తో హాజరు కావాలని మరిన్ని వివరాలకు 9292553352 (రమేష్ నాయుడు) ను సంప్రదించాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సాయి కృష్ణ చైతన్య తెలియజేశారు.

## పద్మశ్రీ డా.సుంకర వెంకట ఆదినారాయణకు 24న పౌర సన్మానం



విశాఖపట్నం, ఆగస్టు 8 ప్రభాతవార్త

పద్మశ్రీ డా.సుంకర వెంకట ఆదినారాయణకు ఈనెల 14న ప్రభుత్వం తరుపున పౌర సన్మానం చేయడానికి జిల్లా కలెక్టర్ డా.మల్లిఖార్జున్ అంగీకరించారని విశాఖ జిల్లా సిటిజెన్స్ అసోసియేషన్ కార్య నిర్వాహక అధ్యక్షులు గుంటూరు వెంకట నరసింహారావు తెలిపారు. సీతమ్మ ధారలోని తన నివాసంలో అన్ని సంఘాల ప్రతినిధులతో సమావేశమై 14న జరిగే కార్యక్రమంపై చర్చించారు. సమావేశంలో రెడ్డి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నాగేశ్వరరెడ్డి, మెకనైజడ్ బోటు ఓనర్స్ వెల్ఫర్ అసోసియేషన్ అధ్యక్షులు వాసుపల్లి జానకిరామ్‌లు మాట్లాడుతూ పోలియో రహిత సమాజం కోసం కృషి చేసిన ఆదినారాయణకు పౌర సన్మానం జరగడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నాగేశ్వరరెడ్డి ఏపీ ఓసి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సత్తి వీర రాఘవ రెడ్డి, మెకనైజడ్ బోటు ఓనర్స్ వెల్ఫర్ అసోసియేషన్ అధ్యక్షులు వాసుపల్లి జానకీరామ్, అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుక్కళ్ల ఈశ్వర్, కార్యదర్శులు తోకాడ కొండబాబు, దుర్గారావు, ఉపకోశాధికారి ఆకుల ఆజాద్, మహంతి ఆదినారాయణ, వాసవి క్లబ్ కార్యదర్శి కుంచె మల్లీశ్వరరావు, వాసవి క్లబ్ అధ్యక్షులు ఎస్.నూకరాజు, వీసీకో కార్యదర్శి వంగా వెంకట్ ప్రభాకర్, తోట దుర్గారావు, నారా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయంపూడిలో పోటీలు ప్రారంభం



నక్కపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త

ఆజాద్‌కా అమృత్ మహోత్సవంలో భాగంగా మండలంలోని కాగిత సచివాలయ పరిధిలో ఉన్న మూడు గ్రామాలైన కాగిత, న్యాయంపూడి, వెదుళ్ల పాలెం గ్రామాల్లో ఉన్న యువకులకు వాలీబాల్ పోటీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఇవో ఆర్టీ వెంకట నారాయణల ఆధ్వర్యంలో ఈ పోటీలను ఏర్పాటు చేశారు. సోమవారం ఈ పోటీలను సర్పంచ్‌లు పోతంశెట్టి రాజేష్ రెడ్డి వరహాలు బాబు, ఎంపీటీసీ ఆకేటి గోవిందరావులు ప్రారంభించారు. ఆకేటి గోవిందరావు మాట్లాడుతూ ఆజాద్‌కా అమృత్ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండా విశిష్టతను తెలియజేసేందుకు చేపట్టిన హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమం ఎంతో అద్భుతమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నర్సింహరాజులు ఉన్నారు.

## చెత్త సంపద కేంద్రాల పరిశీలన



నక్కపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండలంలోని సిహెచ్ ఎల్‌పురంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన చెత్తనుంచి సం పద తయారు చేసే కేంద్రాలను ఎండివో దెందుకూరి సీతారామరాజు ఇవో ఆర్టీ వెంకటనారాయణలు సోమవారం పరిశీలించారు. ఈ కేంద్ర నిర్వాహణ ఏవిధంగా ఉండాలి, తడి, పొడి చెత్తను వేరు చేసేటట్టు సిబ్బంది చెయ్యాల్సిన పనులను వారికి వివరించారు. గ్రామంలో ఎక్కడా కూడా చెత్త కుప్పలు, కుప్పలుగా ఉండకూడదని, పంచాయితీ సిబ్బంది ప్రజలకు చెత్త నిల్వ ఉండడం వల్ల వచ్చే నష్టాలను తెలియజేయాలని సూచించారు. పంచాయితీ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామంలో జగనన్న స్వచ్ఛ సంకల్ప కార్యక్రమం విజయవంతంగా నడుస్తున్నందుకు వారిని భర్త కర్రిరాజు బాబును, పంచాయితీ కార్యదర్శిని అభినందించారు.

## పిఎసిఎస్‌ల అధ్యక్షులకు వైవి అభినందనలు

### కష్టపడండి : వైవి సుబ్బారెడ్డి




నక్కపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలోని వేంపాడు, నక్కపల్లి , గొడిచెర్ల పిఎసిఎస్‌లకు నూతనంగా అధ్యక్షులుగా నియమితులైన వీసం రామకృష్ణ, అయినంపూడి మణిరాజు, పొడగట్ల పాపారావులను ఉత్తరాంధ్ర రీజియన్ వైఎస్సార్ కో ఆర్డినేటర్ టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి అభినందించారు. విశాఖలోని వైవి సుబ్బారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ముగ్గురు పిఎసిఎస్ అధ్యక్షులు సొసైటీల్లో కొనసాగే విధంగా అనుభవాన్ని బట్టి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలని వీసం అయినంపూడి, పొడగట్ల ఆయనను కలిసిన సందర్భంలో కృతజ్ఞతలు తెలిపారు. రైతులు కోసం, కష్టపడి పార్టీని బలోపేతం చేయండని, అన్ని సర్దుకుంటాయని వారికి తెలిపారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కోర్టు ద్వారా సొసైటీల్లో ఉన్న సీనియార్టీ, ఎన్నికల ద్వారా ఎన్నికైన తీరును ఆధారంగా మళ్లీ కొనసాగేటట్టు అవకాశం కల్పించారని వైకాపా నేత వీసం రామకృష్ణ ధర్మశ్రీకి తెలిపారు.

## తోట నగేష్‌కు అభినందనల వెల్లువ



నక్కపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ జన్మదినోత్సవం సందర్భంగా పార్టీ శ్రేణులు అభిమానులు అభినందనల వెల్లువతో శుభాకాంక్షలు తెలిపారు. పాయకరావుపేటలో తన నివాసానికి వెళ్లి ఏపిల్స్‌తో తయారు చేసిన పువ్వుల మాలలు వేసి అభిమానాన్ని చాటుకున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గపు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఫోన్‌లో నగేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జనసేన నాయకులు గెడ్డం బుజ్జితో పాటు బీజేపీ నాయకులు డా.మంచం మల్లేశ్వరి, కోసూరి శ్రీను, పోలినాటి వీరబాబు, జ్యోతిబసు, కొల్నాటి అప్పారావు, టీడీపీ నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి, దేవవరపు లోవరాజు, యువ నాయకుడు మేడేటి శంకర్‌తో పాటు అయినంపూడి రామకృష్ణంరాజు, వెలగా సుధాకర్‌లు ఉన్నారు.

## ఓటర్ల నమోదు కార్యక్రమం పక్కాగా ఉండాలి : కొప్పిశెట్టి



నక్కపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ల నమోదు కార్యక్రమమైన పరిశీలనైనా పక్కా నిబంధనలకు లోబడి జరగాలే తప్ప రాజకీయ పార్టీలను విస్మరించి చేయడం సరైన పద్ధతి కాదని, ఇలా వ్యవహరించిన ఎన్నికల నిర్వాహకులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని మండల టీడీపీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ స్థానిక విలేకరులకు తెలిపారు. సోమవారం నక్కపల్లిలో కొప్పి శెట్టి వెంకటేష్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు (టీడీపీ) గింజాల వెంకటరమణ, మండల పార్టీ ఉపాధ్యక్షులు వైయిబోయిన వెంకటరమణలతో కలిసి సంయుక్తంగా మాట్లాడారు. ఓటర్ల నమోదుకు సంబంధించి, ఆధార్ నమోదు కోసం ఎన్నికల కమిషన్ రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేయమంటే అలా చేయకుండా టీడీపీకి సమాచారం ఇవ్వకుండా ఎన్నికల విభాగపు అధికారులు వ్యవహరించడం దారుణమని అన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌ను కలుస్తామని, బీఎల్‌వోలుగా ఆధార్ నమోదు కాని ఓటర్ల ఇండ్లకు సచివాలయంలో ఎంపిక చేసిన సిబ్బంది వెళ్లి నేరుగా నమోదు చేయాలే తప్ప రాజకీయ పార్టీ, ప్రస్తుత ప్రభుత్వం ఎంపిక చేసిన వాలంటీర్లను ఉపయోగించకూడదని, దీనిపై ఎన్నికల కమిషన్ స్పష్టం చేసిందని, ఇది చాలా మంచి కార్యక్రమమని అన్నారు. కాని ఓటర్‌తో లింక్ లేని ఆధార్ వివరాలను నమోదుకు సంబంధిత ఓటర్ల ఆధార్ ఐడిని వాలంటీర్ల ద్వారా సేకరించడం నిబంధనలకు విరుద్ధమని, తద్వారా ఓటర్ల టీడీపీ ఓటర్లు, సానుభూతిపరులు ఓట్లు తొలగించే ప్రమాదం ఉందని, దీనిపై తక్షణమే ఆర్వో, జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టాలని వీరు కోరారు. ఈ విషయంపై టీడీపీ రాష్ట్ర పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు, నియోజకవర్గపు ఇన్‌చార్జి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడు ద్వారా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని వెంకటేష్ తెలిపారు. తక్షణమే ఈ ఆధార్ లింక్‌కు సంబంధించి సచివాలయ సిబ్బందిని బిఎల్‌వోలుగా నియమించారో వాళ్లే ఇంటింటికి వెళ్లి చేయాలే తప్ప వాలంటీర్ల జోక్యం పనికిరాదని అన్నారు.

## రూ.25వేల ఆర్ధిక సహాయం



చోడవరం, ఆగస్టు 8, ప్రభాతవార్త

చోడవరం మండలం లక్కవరం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న సుంకర గంగాధరకు ఆ గ్రామానికి చెందిన క్రీడాకారులు రూ.25వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సహాయం అందించడంతో క్రీడాకారులను గ్రామస్తులు అభినందించారు.

## కాయల వెంకటరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కుటుంబ సభ్యులు

అల్లిపురం, ఆగస్టు 8, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా సోమవారం కాయల వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో కాయల వెంకటరెడ్డి సోదరులు కాయల సూరారెడ్డి, వారి సోదరులు సూరారెడ్డి ముద్దల తనయుడు కాయల రామకృష్ణారెడ్డిలు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇదేరోజు సూరారెడ్డి తనయుడు కాయల రామకృష్ణారెడ్డికి కూడా పుట్టిన రోజు హృదయ పూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శ్రావణ లక్ష్మి పూజలు



అల్లిపురం, ఆగస్టు 8, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న శ్రావణ మాసం పూజలు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఈ శ్రావణ లక్ష్మీ పూజల్లో సోమవారం 28 మంది ఉభయదాతలు స్వయంగా పాల్గొన్నారు. పోస్టల్ ద్వారా పూజలు ఏడుగురు భక్తుల పేరున పూజ నిర్వహించి ప్రసాదాలు పంపించారు. శ్రావణమాసం నెలరోజులు జరిగే ఈ ఈ పూజకు అవసరమగు పూజా సామాగ్రి అంతయు దేవస్థానం వారే సమకూర్చేదరు. ఈ ప్రత్యేక పూజా రుసుము 400/- పూజ అనంతరం ఉభయదాతలకు శేషవస్త్రంగా కండువా, జాకెట్టు ముక్క, రాగి స్టాండ్ యంత్రం ప్రసాదంగా పావుకేజీ పులిహోర, పావుకేజీ చక్కెరపొంగలి, ఇవ్వబడును, కావున భక్తులు పవిత్ర శ్రావణమాసంలో శ్రీఅమ్మవారిని పూజించి దర్శించుతరించవలసినదిగా కోరడమైనది.

**అష్టదల పద్మారాధన ప్రత్యేక పూజ**

శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో ప్రతి మంగళవారం నిర్వహించు అష్టదళ పద్మారాధన మంగళవారం స్వర్ణ పుష్పార్చన (అష్టదళ పద్మారాధన) 108 స్వర్ణపుష్పాలతో ప్రత్యేక పూజ ఉదయం 7 గంటల నుంచి 8గంటల వరకు నిర్వహించబడును. ఈ పూజా రుసుము 1116/- దేవాలయం కార్యనిర్వహణాధికారిణి కె.శిరీష ఒక ప్రకటనలో తెలిపారు.

## సార్ఫ్ వైజాగ్‌ను సందర్శించిన సామ్రో హైదరాబాద్ జీఎం గిరిధర్ స్వామినాథన్

విశాఖపట్నం, ఆగస్టు 8 ప్రభాతవార్త



విశాఖలోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, సార్ఫ్ బ్రాంచి (స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్)ను నూతనంగా ఏర్పాటైన హైదరాబాద్ సామ్రో (స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ రీజనల్ ఆఫీసు) జనరల్ మేనేజర్ గిరిధర్ స్వామినాథన్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా గిరిధర్ స్వామినాథన్ మాట్లాడుతూ దేశంలోనే సార్ఫ్ విభాగంలో రికవరీల్లో అద్భుత ప్రతిభ కనబరుస్తూ, అత్యధిక రికవరీలు సాధిస్తున్న సార్ఫ్ విశాఖపట్నం బ్రాంచ్‌ను ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్‌లోను కూడా అత్యధిక రికవరీలు



సాధించాలని బ్రాంచ్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో భాగంగా బ్రాంచ్ ప్రాంగణంలో మొక్కలను నాటారు. తద్వారా పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటాలనీ తమ ఉద్యోగులకు కూడా తెలియజేశారు. అలాగే ఉదయం బీచ్ రోడ్డు, బ్యాంక్ పరిసర ప్రాంతాల్లో వీధి కుక్కలకు ఆహారం అందించి తన మానవతా దృక్పధంను చాటుకున్నారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ వెంట సార్ఫ్ విశాఖపట్నం ఎజిఎం కె.శ్రీకిరణ్, చీఫ్ మేనేజర్లు కె.ఎస్.హెచ్.శాస్త్రి, ఎం.మోహన్‌కుమార్, ఎన్.రమణ, డి.జి.ఎస్.ఆత్రేయ, సిహెచ్.రవి కళాధర్ శర్మ, బి.అన్నయ్య, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## గీతంలో నూతన విద్యార్థుల సందడి



రుషికొండ, ఆగస్టు 8, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయంలో ఇంజ నీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, సైన్స్, లా, మేనేజ్‌మెంట్, హ్యూమాని టీస్, నర్సింగ్, పారామెడికల్ కోర్సులలో 2022-23 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు పొందిన విద్యార్థులకు సోమవారం సర్టిఫికేట్ల పరిశీలన, వసతి గృహాలలో ప్రవేశాలు, అవగాహన తరగతులను ప్రారంభించారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన గీతం ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ర్యాంకుల ఆధారంగా వివిధ కోర్సులలో ప్రవేశాలు కల్పించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులతో విశ్వవిద్యాలయంలో సందడి నెలకొంది. విద్యార్థుల సౌకర్యార్థం హెల్ప్ డెస్కలతో పాటు బస్‌పాస్ సౌకర్యం తదితర సమాచార కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివాజీ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో గీతం కేంపస్ లైఫ్ ప్రొ-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు విద్యార్థులను తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. గీతంలో ప్రవేశం పొందే ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ చూపుతున్నామని కెరీర్ గైడెన్స్ విభాగానిన బలోపేతం చేసామని తెలిపారు. గీతం నుంచి ఏటా మూడు వేల మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి విభాగాలతో పాటు క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు ఉచితంగా ఆన్‌లైన్ సర్టిఫికేట్ కోర్సులు అభ్యసించేలా కురసెర సంస్థతో ప్రత్యేక ఒప్పందం చేసుకున్నామన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఉన్నత విద్యను అందించడం లక్ష్యంగా ప్రణాళికాయుతంగా ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు రెండు వారాల పాటు నాయకత్వ లక్షణాలు, వ్యక్తివికాసం, నైతిక విలువలు తదితర అంశాలపై అవగాహన తరగతులను నిర్వహించనున్నారు.

## జీవీఎంసీ 'స్పందన'కు అత్యధిక ఫిర్యాదులు

విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త



జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం ఉదయం 'స్పందన' కార్యక్రమాన్ని మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ నిర్వహించారు. 'స్పందన' కార్యక్రమంలో ప్రజల నుంచి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు ఒకటవ జోన్‌కు ఒకటి, రెండవ జోన్‌కు నాలుగు, మూడవ జోన్‌కు 12, నాల్గో జోన్‌కు 8, అయిదవ జోన్‌కు 11, ఆరవ జోన్‌కు నాలుగు, ఎనిమిదవ జోన్‌కు నాలుగు, మెయిన్ ఆఫీసునకు 13, మొత్తం 57 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో పరిపాలనా విభాగానికి ఆరు, రెవెన్యూకు నాలుగు, ప్రజారోగ్యానికి మూడు, టౌన్ ప్లానింగ్‌కు 30, ఇంజనీరింగ్‌కు ఆరు, హార్టికల్చర్‌కు ఒకటి, యుసిడీ ఏడు ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఈ ఫిర్యాదులను మూడు రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మేయర్, కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎస్ఎస్ వర్మ, వై.శ్రీనివాసరావు, సీఈ రవికృష్ణ రాజు, అమృత్ జెడీ విజయభారతి, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, సీసీపీ సురేష్, హార్టికల్చర్ ఏడీ దామోదరరావు, డీఈఈ శ్రీనివాసరావు, డీసీఆర్ ఫణిరాం, ఎస్ఈలు వినయ్‌కుమార్, గోవిందరావు, వేణుగోపాల్, రామ్మోహన్, సత్యనారాయణరాజు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలతో నేరుగా సంబంధాలు



జగదాంబ, ఆగస్టు 8, ప్రభాతవార్త

ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలతో నేరుగా సంబంధాలు పెంచుకునే అవకాశాలు కలుగుతుందని నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం సన్‌ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నగర పరిధిలో ఉన్న మహిళా పోలీస్ కానిస్టేబుళ్ళకు ఫ్రంట్ డెస్క్ విధి విధానాలపై అవగాహన కల్పించడం సంతోషకరమన్నారు. దీని ద్వారా పోలీస్‌స్టేషన్‌కు వివిధ సమస్యలపై వచ్చే ప్రజలకు మరింత చేరువగా మహిళా కానిస్టేబుల్స్ సేవలందించవచ్చన్నారు. సన్ సిఎండి జాస్తీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశాజాస్తీలు మాట్లాడుతూ మూడు రోజుల పాటు పెద్ద సంఖ్యలోని మహిళా కానిస్టేబుల్స్‌కు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కారనక్రమంలో ఎడిసిపి ఎంకెఆర్ రాజు, ఎసిపి వైవిఎస్ఎన్ మూర్తి, ఎసిపి ద్వారకా జోన్ మూర్తి పాల్గొన్నారు.

## కొత్తూరు సచివాలయం, మార్రిబంద, సోమన్నపాలెంలలో గడప గడపకు మన ప్రభుత్వం

### ఎలమంచిలి శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు (కన్నబాబు)

ఎలమంచిలి, ఆగస్టు 8, ప్రభాతవార్త



ఎలమంచిలి మండలం లైన్ కొత్తూరు సచివాలయం మార్రిబంద, సోమన్నపాలెం గ్రామంలో ఎలమంచిలి శాసన సభ్యులు యువి రమణ మూర్తిరాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్‌వర్మ (తేజ) గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి



ఇంటికీ తిరుగుతూ జగనన్న మూడేళ్ల పాలనలో వారి కుటుంబాలకు అందిన లబ్ధి గురించి వివరించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా సంతృప్తిగా ఉన్నామని తెలియజేశారు. గ్రామంలో కొంతమంది ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకో వాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే సొంత నిధులతో కొనుగోలు చేసిన వాటర్ ప్రూఫ్ బ్యాగ్స్‌ను యువ నాయకులు తేజ చేతులమీదుగా వాలంటీర్లకు చిరుకానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో జాతీయ జెండాతో భారీ ర్యాలీ

### ఘనంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్



రుషికొండ, ఆగస్టు 8, ప్రభాతవార్త

ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఆగస్టు 1వ తేదీ నుంచి నిర్వహిస్తున్న కార్యక్ర మాల్లో సోమవారం జాతీయ పతాకాన్ని చేత బూని దాదాపు వెయ్యి మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. గీతం కేంపస్ లైఫ్ ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్‌లు, మహత్మ గాంధీ విగ్రహం వద్ద ర్యాలీని ప్రారంభించారు. గీతం ఎన్‌సిసి అధికారులు కెప్టెన్ బి.శ్రీనివాసరావు, డాక్టర్ పరిమళ వేణు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్, క్రీడా విభాగం డైరెక్టర్ అరుణ్ కార్తిక్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు భారత మాతాకీ జై, హర్‌ఘర్‌కా తిరంగా తదితర నినాదాలతో ర్యాలీలో వర్షాన్ని సహితం లెక్క చేయకుండా పాల్గొన్నారు. చివరగా జాతీయ గీతంతో ఘనంగా కార్యక్రమాన్ని ముగించారు. స్వాతంత్రం 75 ఉత్సవాలు సందర్భంగా ఇప్పటికే ప్రత్యేకంగా పుస్తక ప్రదర్శన, గాంధీ మ్యూజియం సందర్శన వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు క్విజ్, వక్తృత్వ పోటీలను, క్రీడా పోటీలను నిర్వహించనున్నట్టు గీతం క్యాంపస్ లైఫ్ ప్రో. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతం సెక్యూరిటీ డైరెక్టర్, కమాండర్ మోహన్ కుమార్ పాల్గొన్నారు.

## వారంలో ఒక్కరోజు ప్రజారవాణాను ఉపయోగించండి

### మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త



కాలుష్య నియంత్రణలో భాగంగా వారంలో ఒక్క రోజు ప్రజారవాణాను ఉపయోగించాలని జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకటకుమారి నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె కాలుష్య నియంత్రణలో భాగంగా చినగదిలిలోని తమ క్యాంపు కార్యాలయం నుంచి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నడుచుకుంటూ బస్టాప్‌కు వచ్చి ఎపీఎస్ఆర్టీసీ బస్సులో జీవీఎంసీ ప్రధాన



కార్యాలయానికి చేరుకొని 'డయల్ యువర్ మేయర్', 'స్పందన' తదితర కార్యక్రమాలు నిర్వహించి మరల బస్సులో తిరిగి ప్రయాణమై వెళ్లారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఒకే కుటుంబంలో భార్య, భర్త ఉద్యోగాలు చేస్తున్న వారికి రెండు, మూడు వాహనాలు కలిగియుంటారన్నారు. అటువంటి వారు వారంలో ఒక్కరోజు తమ వాహనాలను విడిచిపెట్టి ప్రజా రవాణా ద్వారా వారి వారి కార్యాలయాలకు చేరుకొని, విధులు నిర్వహించి నగర కాలుష్య నియంత్రణకు వారివంతు కృషిచేయాలని సూచించారు. ఇప్పటికే జీవీఎంసీ కమిషనర్ ఆదేశాలతో జీవీఎంసీ ఉద్యోగులందరూ, వారి వారి వాహనాలను వదిలి కార్యాలయాలకు చేరుకున్నారని తెలిపారు. ఇప్పటి నుంచి కాలుష్యంపై దృష్టిపెట్టి దాని నియంత్రణకు నగర ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని మేయర్ గొలగాని విజ్ఞప్తి చేశారు.

## ఏఐఐఎల్ఎస్‌జీ అవగాహన ఒప్పందం కొరకు నివేదిక సమర్పణ



ఏయూ, ఆగస్టు 8, ప్రభాతవార్త

ఆంధ్రా యూని వర్సిటీతో ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ (ఏఐఐ ఎల్ఎస్‌జీ) అవగాహన ఒప్పందం కుదుర్చు కోనుందని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పివిజిడి ప్రసాదరెడ్డి తెలిపారు. ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జైరాజ్‌ఫాటక్, ఆంధ్రా యూనివర్సిటీతో ప్రతిపాదిత ఎంవోయూపై వైస్ ఛాన్సలర్ మరయి రిజిస్ట్రార్‌తో చర్చలు జరిపారు విశ్వవిద్యాలయం మరియు ఏఐఐఎల్ఎస్‌జి సంయుక్తంగా కోర్సులను నిర్వహిస్తాయని, సహకార పరిశోధన కార్యక్రమాలను చేపడతాయని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రసాదరెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం 15వేలకు పైగా గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసి తద్వారా పాలనను వికేంద్రీకరించడం ద్వారా మహాత్మాగాంధీ గ్రామస్వరాజ్ ఆలోచనను అమలుచేస్తోందని ప్రొఫెసర్ ప్రసాద్‌రెడ్డి అన్నారు. డాక్టర్ ఫాటక్ మాట్లాడుతూ 1926లో ఏఐఐఎల్ఎస్‌జి స్థానిక స్వపరిపాలనలను సులభతరం చేయడానికి కార్యక్రమాలను నిర్వహించడం ప్రారంభించబడింది. ఆంధ్రా యూనివర్సిటీతో ఇనిస్టిట్యూట్ సహకరిస్తుందని చెప్పారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.కృష్ణమోహన్, గాంధీజీ స్టడీస్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చల్లా రామకృష్ణ, రీజనల్ డైరెక్టర్ బెరేందర్ సింగ్ ఫర్యాల్ సాఫ్ట్ స్కిల్స్ ఫాకల్టీ డాక్టర్ కృష్ణవీర్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## అక్కరమాని చేతుల మీదుగా మరమ్మతుల పనులు ప్రారంభం

ఆరిలోవ, ఆగస్టు 8, ప్రభాతవార్త



జీవీయంసీ 10వ వార్డు పరిధిలోగల ఇందిరానగర్ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో నాడు-నేడు పథకం ద్వారా మరమ్మతుల పనుల ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విఎంఆర్డీఏ చైర్‌పర్సన్, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల హాజరై ఆమె చేతుల మీదు పూజ కార్యక్రమాలతో మరమ్మతుల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పేరెంట్స్ కమిటీతో పాఠశాలలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. నాడు-నేడు పథకంలో భాగంగా పాఠశాల మరమ్మతులు కోసం 26 లక్షల మంజూరు అయిందని, మొదట విడతగా 3లక్షలతో పనులు ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి, వార్డు ఇంచార్జు జగ్గుపల్లి అప్పలరాజు, వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు, వై. నారాయణరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుల కామేశ్వరి, డీఈ, ఎఈతదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ పార్టీలో తప్పులు చేసిన వారికి పదవులా ?



**రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుగా వంగలపూడి అనిత**

సింహాచలం ప్రభాతవార్త

శ్రీవరహలక్ష్మి నృసింహస్వామివారిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత కుటుంబ సమేతంగా వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి అర్చకస్వాములు తమనామగోత్రాలతో ప్రత్యకపూజలు నిర్వహించి, స్వామివారి ప్రసాదాలు అందజేశారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రాలలో రాక్షసపాలన జరుగుతుంది. గత మూడు సంవత్సరాలు స్త్రీలపై అరచకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి లేదు. అని ఇటివలే పార్లమెంట్ సభ్యులు మాదవ్, గతంలో అంబటి రాంబాబు, అవంతి శ్రీనివాసరావు, వాని చేసిన వికృత, చేష్టలు ఖండించివలసిన ముఖ్యమంత్రి వీరికి పదవులు ఇవ్వడం చాలా విడ్డూరంగా ఉంది అని అన్నారు. రాష్ట్రాలలో స్త్రీలపై జరిగిన అరచకాలను దేశంలో ఉన్న మహిళ పార్లమెంట్ సభ్యులుతో కలసి మాట్లాడుతాము అని, అదేవిధంగా ఢీల్లికి వెళ్ళి కేంద్ర హోమ్ మినిస్టర్‌ను కలిసి, వినతిపత్రం అందజేస్తామని అన్నారు.

## టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బెందాళం పద్మావతి

అల్లిపురం, ఆగస్టు 8, ప్రభాతవార్త



విశాఖపట్నం మద్దిల పాలెం వైఎస్ ఆర్‌సీపీ కార్యాలయంలో సోమ వారం విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల ఇంచార్జి, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి ని మర్యాద పూర్వకంగా



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బెందాళం పద్మావతి కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె కళా ఆసుపత్రి అధినేత, కళింగ సేవా సమితి అధ్యక్షులు వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు డాక్టర్ పైడి వెంకటరమణమూర్తి పుట్టిన రోజు సందర్భంగా ఆయన చాంబర్లో బెందాళం పద్మావతి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఏపి ఐసెట్ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

ఏయూ, ఆగస్టు 8, ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా ఎంబిఏ, ఎంసిఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఏపి ఐసెట్ 2022 ప్రవేశ పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. సోమవారం సాయంత్రం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి ఫలితాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసెట్‌లో 87.83 శాతం మంది అర్హత సాధించారన్నారు. పరీక్షకు 49,157 మంది దరఖాస్తు చేయగా 42,496 మంది పరీక్షకు హాజరయ్యారని వీరిలో 37,326 మంది అర్హత సాధించారన్నారు. బాలికల ఉత్తీర్ణత 87,68 బాలుర ఉత్తీర్ణత శాతం 87,98 గా నమోదయింది. తిరపతికి చెందిన రెడ్డప్పగారి ఖేతన్‌కు రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ లభించింది. రెండవ ర్యాంకు గుంటూరుకు చెందిన డి.పూజిత్‌వర్ధన్‌కు, మూడవ ర్యాంకు శ్రీకాకుళంకు చెందిన ఎన్ వంశీ భరద్వాజ్‌కు వచ్చింది. ఐసెట్ ప్రవేశ పరీక్షను గత నెల 25వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 24 నగరాలతో పాటు, హైదరాబాద్‌లో మొత్తం 107 కేంద్రాలలో పరీక్షను నిర్వ హించారు. మొదటి 10 ర్యాంకులలో 7 ర్యాంకులు బాలురు సాధించారు. ఫలితాలు విడుదల కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఐసెట్ కన్వీనర్ ఆచార్య ఎన్ కిషోర్‌బాబు, సహ కన్వీనర్ ఆచార్య భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా ప్రభుత్వ కళాశాలలో ఆజాది కా అమృత్ మహోత్సవ్

అల్లిపురం, ఆగస్టు 8, ప్రభాతవార్త



డాక్టర్ విఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ, పిజీ కళాశాలలో సోమవారం చరిత్ర విభాగం ఆధ్వర్యంలో ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా క్విట్ ఇండియా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు డాక్టర్ ఐ.విజయబాబు పాల్గొని మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో క్విట్ ఇండియా ఆద్యమ ప్రాముఖ్యతనూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆంధ్రవిశ్వకళా పరిషత్ గౌరవ ఆచార్యులు పొల్లూరి సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమంలో ఆంధ్రుల భాగస్వామ్యాన్ని తెలియజేప్పారు. క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో విశాఖలో జరిగిన నిరసన కార్యక్రమాలను వివరించారు. అనంతరం చరిత్ర అధ్యాపకులు డాక్టర్ వివిఎల్ రూపవాణి, డా.వి సూర్యనారాయణ విద్యాసంస్థలకు భారత స్వాతంత్రోద్యమ చరిత్రపై ఫోటో క్విజ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. చా.డా శాస్త్రి, అకడమిక్ కోఆర్డినేటర్ డా.పి.లత, డిఆర్‌సి కోఆర్డినేటర్ డా.పి జయ, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం పి.ఓ లు డా.సిహెచ్ విష్ణుమూర్తి, డా.పోలాల ఉమామహేశ్వరరావు డా. విరత్నభారతి, ఎకనామిక్స్ విభాగ అధిపతి సిహెచ్ లక్ష్మీ, పి ధనలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు క్విట్ ఇండియా ఉద్యమానికి సారధ్యం వహించి నాయకుల గురించి ప్రజంటేషన్ ఇచ్చారు.

## ఎంవిపి కాలనీలో గీతం ఉచిత వైద్యశిబిరం



రుషికొండ, ఆగస్టు 8, ప్రభాతవార్త

గీతం దంత వైద్య కళాశాల, ఆసుపత్రి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎం.వి.పి.కాలనీలో లెబెన్‌షిల్ఫే పాఠశాల విద్యార్థులకు, ఐఐఎమ్ విద్యార్థులకు గీతం ఉచిత దంత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత దంత వైద్య శిబిరంలో దాదాపు 180 మందికి బుద్ధిమాద్యం గల చిన్నారులు, ఐఐఎమ్ విద్యార్థులు పాల్గొని దంత పరీక్షలు చేయించుకున్నారు. గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి వైద్య నిపుణులు డాక్టర్ మనీష్‌కుమార్, డాక్టర్ మృదుల, డాక్టర్ ఇ.విజయశ్రీ, డాక్టర్ జానికి, డాక్టర్ ఐ.ప్రవలిక, డాక్టర్ కె.నికిల, డాక్టర్ ఐ.విశ్వేశ్వరి, డాక్టర్ సుష్మ తదితరులు పాల్గొన్నారు. సాధరణ వైద్యపరీక్షలతో పాటు, బిపి,సుగర్, దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ ఉచిత వైద్యశిబిరానికి ఐఐఎమ్ ఫ్యాకల్టీ సభ్యులు కె.సుప్రియ, మనీష్‌కుమార్, స్వాతి, కో-ఆర్డినేటర్‌గా కె.ముత్యాల నాయుడు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్ నందాకు డాక్టర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ ఫోటోగ్రఫీ గౌరవ డాక్టరేట్

జగదాంబ, ఆగస్టు 8,ప్రభాతవార్త



విశాఖ నగరానికి చెందిన సామాజిక సేవ సంస్థ హిమ హిమానిటేరియన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బిఎన్ నంద ఇటీవల గౌరవ డాక్టరేట్‌ను పొందారు. ఆర్ట్ ఫోటోగ్రఫీలో ఆయన సాధించిన విజయాలకు గాను గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ డాక్టర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ ఫోటోగ్రఫీ డాక్టరేట్‌ను బహుకరించింది.గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్శిటీ వ్యవస్థాపకులు, వైస్‌చాన్సలర్ డాక్టర్ పి.ఇమాన్యుయేల్, పాండిచ్చేరి శాసనభస్పీకర్ ఎం.బాల్మసెల్వం చేతుల మీదుగా ఈనెల 6న పాండిచ్చేరి కళారంగం ఆడిటోరియంలో నిర్వహించిన డాకరటరేట్ ప్రదానంకార్యక్రమంలో డాక్టరేట్‌ను హిమ సంస్థ ఉపాధ్యక్షులు బి.ఎన్ నందాకు బహుకరించారు. సోమవారం విశాఖ చేరున్న నందాకు హిమ హిమానిటేరియన్ చైర్మన్ బి.ఎన్.మూర్తి, గౌరవ అధ్యక్షులు నరవరాంబాబు, ప్రధానకార్యదర్శి టివిడి దాస్ తదితర సంస్థ సభ్యులు స్వాగతం పలికి ఆయనను అభినందించారు. డాక్టర్ నందా అమెరికా, గ్రీస్, సింగపూర్, ఈజిప్ట్,సౌదీ అరేబియా, బంగ్లాదేశ్ తదితర దేశాల నుండి ఫోటోగ్రఫీలో అవార్డులు అందుకున్నారు. హిమ స్వచ్ఛంద సేవా సంస్థలో డాక్టర్ నంద ఉపాధ్యక్షులుగా ఉంటూ అనేక సేవాకార్యక్రమాల్లో పాల్గొని తన సహాయ సహకారాలు అందించారని టివిడి దాస్ పేర్కొన్నారు. గత పది సంవత్సరాల నుండి చత్తీస్‌ఘడ్,కోరాపుట్, ఈస్టిన్ గార్డెన్‌న తదితర అటవీ ప్రాంతాల్లో నందాగిరిజనుల జీవనశైలిపై ప్రభుత్వానికి తెలియచేసే విదంగా డాక్యుమెంట్లను రూపొందిస్తున్నారని టివిడి దాస్ తెలిపారు.

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 33 ఫిర్యాదులు



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు ప్రతి వారం జరిగే స్పందన కార్యక్రమాన్ని అడ్మిన్ ఏడీసీపీ ఎం.రామకృష్ణ రాజు సోమవారం విశాఖ సిటీ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. అలా అన్ని పోలీస్ స్టేషన్లలో జరిగిన స్పందన కార్యక్రమాలు సీపీ పర్యవేక్షణలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షించారు. అందులో భాగంగా సిటీ పోలీస్ సమావేశ మందిరంలో జరిగిన స్పందనలో అడ్మిన్ ఏడిసిపి రామకృష్ణ రాజు స్వయంగా స్పందన పిటీషనర్లతో మాట్లాడి ఫిర్యాదులను పరిశీలించారు. తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబందింత అధికారులతో మాట్లాడి సమస్యలకు సంబంది చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో ప్రజలు కుటుంబ కలహాలు భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంభందించిన సివిల్ కేసులు విషయంకు సంబందించిన 33 ఫిర్యాదులను అందజేశారు.

## రైతులకు అందుబాటులో కాంప్లెక్స్ ఎరువులు

**ఎస్. రాయవరం, ఆగస్టు 8 ప్రభాతవార్త**



ఎస్.రాయవరం మండల పరిధిలో గల 20 రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అవసరమైన కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో వున్నాయని మండల వ్యవసాయాధికారి సౌజన్య తెలిపారు. సోమవారం ఉదయం ఆమె స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కుగాను మొత్తం 230 టన్నులు ఎరువులు (యూరియా, డిఏపి) రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు తమ దగ్గరలో గల రైతు భరోసా కేంద్రం నందు ఎరువులు కొనుగోలు చేసుకోవాలని సూచించారు. మండల పరిధిలో గల ప్రైవేట్ డీలర్స్ వద్ద ఎరువులు ఎవరైనా ప్రభుత్వ ధరల కన్న ఎక్కువ ధరకు అమ్మినట్టు తెలిస్తే చర్యలు తప్పవన్నారు. అటువంటి డీలర్స్ యొక్క లైసెన్స్ రద్దు చేసి వారిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఖరీఫ్ కాలానికి కావలసిన ఎరువులు ముందస్తుగా అంచనా వేసి ఆర్‌బికేలు, సొసైటీలు, ప్రైవేట్ డీలర్స్ వద్ద అందుబాటులో సకాలంలో ఉంచేటట్టు ప్రణాళిక తయారు చేశామన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ముందుగా పరీక్ష చేసిన ఎరువులు మాత్రమే రైతుభరోసా కేంద్రం వద్ద అందుబాటులో ఉంచామన్నారు. ప్రధానమంత్రి కిసాన్ ఈ కేవైసి చేయించు కొనుటకు ఈ నెల 15వ తేదీ వరకు గడువు పొడిగించి నందున, ఎవరైనా రైతులు ఈ కేవైసి ఇంకా చేయించుకోని పక్షంలో తప్పని సరిగా చేయించు కోవాలన్నారు.

## పంచకర్మథెరఫీ ద్వారా దీర్ఘకాలిక రోగాలకు ఉపశమనం

**ఎస్.రాయవరం. ఆగస్టు 8 ప్రభాతవార్త**



పంచకర్మ థెరఫీ విధానం ద్వారా దీర్ఘకాలిక రోగాల నుండి ఉపశమనం లభిస్తుందని కొరుప్రోలు ఆయుర్వేద వైద్యాధికారి సుజాత అన్నారు. సోమవారం ఉదయం కొరుప్రోలు ఆయుర్వేద వైద్య శిబిరానికి అనుసంధానంగా నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన పంచకర్మ థెరపి యూనిట్‌ను గ్రామ సర్పంచ్ పోలవరపు లోవలక్ష్మి, కో ఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షుడు చేకూరి రామచంద్రరాజులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రామచంద్రరాజు మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు అందుబాటులో ఆరోగ్యం ఉండాలనే లక్ష్యంతో గ్రామాలలో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తుందన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన పంచకర్మ థెరఫీ ద్వారా దీర్ఘకాలిక రోగాలకు వివిధ రూపాలలో వైద్యం అందుతుందన్నారు. ప్రభుత్వం అందించిన ఈ సదుపాయాన్ని ప్రజలంతా వినియోగించుకుని మంచి ఆరోగ్యవంతులు కావాలన్నారు. ఫార్మాసిస్టు భీశెట్టి రామకృష్ణ, ఉపసర్పంచ్ కొరపాటి గోపాలం, ఎంపిటిసి వెంకటలక్ష్మి పంచకర్మ థెరపిస్టు ఉజ్వలభాను తదితరులు పాల్గొన్నారు.

## మండల సమితి జనరల్ బాడీ మీటింగ్

**యలమంచిలి, ఆగస్టు 8 ప్రభాతవార్త**



యలమంచిలి మండలం లైను కొత్తూరులో ఉన్న మండల సమైక్య కార్యాలయంలో సోమవారం మండల సమితి జనరల్ బాడీ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు పాల్గొని ఏడు లక్షలు కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ రెండు సంఘాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ గ్రామాల్లో, మున్సిపాలిటీలో గల మహిళా సంఘాలకు అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షకీలాపాలెం గ్రామాలకు కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ ఏడు లక్షలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఎంపిపి గోవింద్ మాట్లాడుతూ నవరత్నాలను, మండల ఆఫీస్ బేరర్లకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సుమారు 24 గ్రామ సంఘాల చెందిన ఆఫీస్ బేలర్లు పాల్గొన్నారు. అనంతరం ఎంపిపి గోవింద్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ త్రినాథ్ జెడ్పీటిసి కొత్తపల్లి సర్పంచ్ డిఆర్డిఏ ఈవో రాణి, నాయకులు పాల్గొన్నారు.

## గడపగడపకి మన ప్రభుత్వం

**యలమంచిలి, ఆగస్టు 8 ప్రభాతవార్త**



ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ ఆధ్వర్యంలో యలమంచిలి మండలం లైన్ కొత్తూరు పంచాయతీ పరిధిలో గల మర్రిబంద సోమన్న పాలెంలో సోమవారం గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు గ్రామాల్లో ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఎంతవరకు లభిస్తున్నాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకుని వస్తే తక్షణం పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. రెండు గ్రామాల్లో సమస్యలను ఏమైనా ఉంటే వెంటనే చెప్పవలసిందిగా గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోవింద్ జెడ్పిటిసి లైన్ కొత్తూరు సర్పంచ్ కొల్లు త్రినాథ్ యలమంచిలి వైసిపి పట్టణ అధ్యక్షుడు దొర ప్రభుత్వ అధికారులు, వైసీపీ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**యలమంచిలి, ఆగస్టు 8 ప్రభాతవార్త**



75 సంవత్సరాల స్వతంత్ర దినోత్సవ సందర్భంగా యలమంచిలి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన డ్రాయింగ్ డిబేట్ పోటీలను నిర్వహించారు. యలమంచిలి పట్టణంలో ఇండోర్ స్టేడియంలో యలమంచిలి మున్సి పాలిటీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు డిబేట్, డ్రాయింగ్ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో ఆరు, ఏడు, ఎనిమిది తరగతుల విద్యార్థినీ విద్యార్థులను జూనియర్స్ భాగంగాను 9, 10 తరగతి విద్యార్థిని విద్యార్థులను సీనియర్స్ విభాగంలో పోటీలు నిర్వహిస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ రామకుమారి తెలిపారు. యలమంచిలి మున్సి పాలిటీ పరిధి ఈ నెల 15 వరకు ప్రతిరోజు ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక గ్రం థాలయంలో డిబేట్ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రభుత్వ ప్రైవేటు స్కూల్స్‌కి చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 10న విద్యార్థులకు క్రీడల పోటీలు

**యలమంచిలి, ఆగస్టు 8 ప్రభాతవార్త**



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో 75వ స్వాతంత్ర దినోత్సవ ఉత్సవాలు పురస్కరించుకుని ఆజాద్ కా అమృత్ కార్యక్రమంలో భాగంగా యలమంచిలి ఎమ్మెల్యే వివి రమణ మూర్తి రాజు, మున్సిపల్ చైర్ పర్సన్ పిల్ల రామకుమారి ఆధ్వర్యంలో యలమంచిలి పురపాలక సంఘ పరిధిలోగల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యందు చదువుతున్న 9,10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 10వ తేదీ ఉదయం 10 గంటల నుండి క్రీడలను పోటీలను కొత్తపేట ప్రభుత్వ పాఠశాల యందు నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి తెలిపారు. ఈ పోటీల్లో కబడ్డీ కోకో వాలీబాల్, 100 మీటర్ల పరుగు పందాలు, ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు అందరూ పాల్గొనవలసిందిగా కోరారు.

## సత్ఫలితాలను ఇస్తున్న కష్టమ్ హైరింగ్

**యలమంచిలి, ఆగస్టు 8 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం వ్యవసాయ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన సీహెచ్‌సీ (కష్టమ్ హైరింగ్ సెంటర్ మంచి ఫలితాలు ఇవ్వడం జరిగిందని యలమంచిలి వ్యవసాయ అధికారి స్వప్న తెలిపారు. వ్యవసాయ పరికరాలను రైతు భరోసా కేంద్రాల్లో భద్రపరుచు టకు తగిన స్థలం లేకపోవడం వల్ల గ్రూప్ సభ్యులు వద్ద ఉంచి గ్రామంలో రైతు భరోసా కేంద్రాల్లో ఏబీబీ సభ్యులు, గ్రూప్ సభ్యులు ద్వారా వ్యవసాయ పనిముట్లని అద్దెకు ఇచ్చే ధరల పట్టీని రైతు భరోసా కేంద్రాల్లో ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరిగింది. అలాగే అన్ని రైతు భరోసా కేంద్రాల్లో డిజిటల్ బ్యానర్లు ఏర్పాటు చేసి ప్రతీ రైతు భరోసా కేంద్రాల్లో ఉదయం, సాయంత్రం దండోరా వేయించి అందరికీ తెలిసేలా అవగాహన కల్పించి పరికరాలను రైతు సద్వినియోగం చేసుకోనే విధంగా సమన్వయం చేసి ప్రభుత్వం ఆశించిన ఫలితాలు రైతులకు ప్రయోజనం కలిగే విధంగా చూడడం జరుగుతోందని వ్యవసాయ అధికారి స్వప్న తెలిపారు. యలమంచిలి మండలంలో డా.వైఎస్.ఆర్. కష్టమ్ హైరింగ్ సెంటర్ లు సత్ఫలితాలు ఇవ్వడం జరుగుతుందని మండలంలో మొత్తం 11 కష్టమ్ హైరింగ్ సెంటర్‌లు ఏర్పాటు చెయ్యడం జరిగిందని తెలిపారు. ఒక రైతు భరోసా కేంద్రం పరిధిలో వివిధ రకాల పంటలు సాగు చేసిన రైతులను 4 నుండి 6 గురు సభ్యులను ఒక గ్రూప్‌గా ఏర్పాటు చేసి రైతులకు ఉపయోగపడే వ్యవసాయ యంత్రాలను అద్దెకు ఇచ్చి వచ్చిన నగదును బ్యాంకులో జమ చేసి ప్రతీ మూడు నెలలకు ఒక వాయిదా ప్రకారం లోను కట్టుకొని యంత్రాలను ఆ రైతు భరోసా కేంద్రం పరిధిలో ఉన్నవారికి సకాలంలో అందజేయడం జరుగుతుందని తెలిపారు. దీని వలన వ్యవసాయ పనులకు ఈ యంత్రాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని రైతులు హర్షం వ్యక్తం చేశారు. వర్షాలు సకాలంలో కురవడంతో పాటుగా కాల్వల ద్వారా నీరు బాగా రావడంతో రైతులు ఇబ్బందులు పడకుండా దమ్ము దుక్కి కలుపు వంటి వ్యవసాయ పనులు సాగుచెయ్యడం జరుగుతోందని యలమంచిలి మండలంలో కష్టమ్ హైరింగ్ సెంటర్‌లు మంచి ఫలితాలు ఇవ్వడం జరుగుతుందని పలువురు రైతులు తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై ఎమ్మెల్సీకి వినతి

**డుంబ్రిగూడ ఆగస్టు 8 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలపై ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, వైయస్సార్ టిఏఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వ లత రెడ్డికి విశాఖపట్నం జిల్లా వైఎస్సార్ టిఏఫ్ అధ్యక్షుడు చొక్కాకుల సూర్యనారాయణ అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్‌ఆర్‌టిఏఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండి నాగేశ్వరరావు కమిడి సుబ్బారావులు వినతిపత్రం సమర్పించారు. సోమవారం విజయవాడలో జరిగిన వైఎస్సార్ టిఏఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఉపాధ్యాయ సమస్యలపై చర్చించారు. ఈ చర్చ సమావేశంలో త్వరలో జరిగే ఉపాధ్యాయ బదిలీల విషయంలో తప్పనిసరి ఐదు సంవత్సరాలు కాకుండా పాతపద్ధతి మాదిరిగానే ఎనిమిది సంవత్సరాలతో బదిలీలు నిర్వహించాలని కోరారు. అలాగే ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన అటువంటి 1998 డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేసిన మాదిరిగానే 2018 డీఎస్సీ అభ్యర్థులకు కూడా న్యాయం చేయాలని అలాగే ఉపాధ్యాయుల ఆర్థికపరమైన అంశాలపై ఎమ్మెల్సీ కల్పలత రెడ్డికి వివరించడం జరిగిందని ఈ సందర్భంగా స్థానిక ప్రభాతవార్తతో ఫోన్ ద్వారా మాట్లాడారు,. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై వైఎస్సార్ సిపి నాయకులు సమర్పించినటువంటి వాటిపై తప్పకుండా దృష్టిసారించి ప్రభుత్వ అధిష్టానానికి తెలియజేసి పైల్స్ సమస్యలపై తనవంతు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చినట్లు విశాఖ అల్లూరి సీతారామరాజు జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు.

## కనీస సౌకర్యాలు లేని గిరిజన గ్రామాలు

**అనంతగిరి, ఆగస్టు 8 ప్రభాతవార్త**



ప్రభుత్వాలు, అధికారులు మారుతున్నా కొన్ని గిరిజన గ్రామాల్లో కనీస సౌకర్యాలు లేక గిరిజనులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెదబిడ్డ పంచాయితీ బందవలస గ్రామంలో సుమారు 25 కుటుంబాల గిరిజనులు జీవనం సాగిస్తున్నారు. పంచాయితీ కేంద్రానికి ఈ గ్రామం సుమారు నాలుగు కిలోమీటర్ల దూరం ఉంటుంది. గ్రామానికి రహదారి సదుపాయం లేదు. అత్యవస పరిస్థితిలో గర్భిణులు రోగగ్రస్తులు ఆసుపత్రికి వెళ్లాలన్న రహదారి సదుపాయం లేక 108 వాహనం వెళ్ళడానికి అవకాశం లేనందున గిరిజనులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే గ్రామంలో తాగునీరు సౌకర్యం లేనందున ఊట గెడ్డ నీటినే ఆధారపడాల్సి పరిస్థితి నెలకొంది. వర్షాకాలం బురద నీటినే తాగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని గ్రామస్తులు పట్టం కృష్ణ పట్టం లక్ష్మణరావు సన్యాసిరావు విలేకరులతో మాట్లాడుతూ ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైన ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి వెంటనే రహదారి తాగునీరు సౌకర్యం కల్పించాలని కోరారు.

## ప్రతి సమాచారం సచివాలయాల్లో అందుబాటులో ఉంచాలి

**మాధవధార, ఆగస్టు 8 ప్రభాతవార్త**



వార్డుల వారీగా ప్రతి సమాచారం సచివాలయాల్లో అందుబాటులో ఉంచాలని జీవీఎంసీ చీప్ సిటీ ప్లానర్ బి. సురేష్ స్పష్టం చేశారు. ఈమేరకు జీవీఎంసీ 51వ వార్డు పరిధి మాధవధార మాధవ స్వామి కళ్యాణ మండపంలో సోమవారం సాయంత్రం సచివాలయ టౌన్ ప్లానింగ్ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ మాట్లాడారు. నిత్యం వార్డుల వారీగా సేకరిస్తున్న ప్రతి సమాచారం సచివాలయాల్లో సిద్ధంగా ఉంచుకోవాలని తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని సూచించారు. ముఖ్యంగా రహదారుల ఆక్రమణ, నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలు తదితర వివరాలు ఎప్పటికప్పుడు రికార్డు చేయాలని తెలిపారు. గతంలో జోన్ల వారీగా సిబ్బంది ఉండేవారని ఈక్రమంలో ప్రజలకు సేవలు అందించేందుకు కొంత జాప్యం జరిగేదని ప్రస్తుతం సచివాలయ వ్యవస్థ వచ్చిన అనంతరం త్వరితగతిన ప్రజలకు సేవలు అందుతున్నాయని అన్నారు. నిర్మాణాల విషయంలో సచివాలయ సిబ్బంది కీలకంగా వ్యవహరించాలని సచివాలయ సిబ్బంది అందించే డేటా ఆధారంగా ప్రతి ఫైల్ అప్పుడు అవుతుందని అన్నారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే ఇబ్బందులు తప్పవన్నారు. వార్డుల వారీగా సచివాలయం ప్లానింగ్ కార్యదర్శులు సేకరిస్తున్న డేటాను ప్రతి 15 రోజులకు ఒకసారి బుక్లెట్ చేసుకోవడం ద్వారా ప్రతి సమాచారం నిమిషాల వ్యవధిలో తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. అదే విధంగా జీవీఎంసీ పరిధిలో చేపడుతున్న నిర్మాణాలకు సంబంధించి ప్లాన్ అప్రూవర్‌కు 14 శాతం రుసుము చెల్లించాల్సిందేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జీవీఎంసీ జోన్ -5 కమిషనర్ ఆర్.జి.వి కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం స్మార్ట్ సిటీగా రూపాంతరం చెందిన విశాఖ అభివృద్ధికి సచివాలయ సిబ్బంది కీలకంగా వ్యవహరించాలని అన్నారు. అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో పార్కింగ్ సమస్య ఉందని ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలం గుర్తించి ఆ స్థలంలో పార్కింగ్ ఏర్పాటు చేయడంవల్ల ట్రాఫిక్ సమస్య తీరడంతో పాటుగా జివిఎంసికి ఆదాయం సమకూర్చే విధంగా ఉంటుందన్నారు. త్వరలో నూతన యాప్ అందుబాటులోకి రానుందని ఆ యాప్‌లో ప్రస్తుతం వార్డుల వారీగా సేకరించిన డేటాను పొందుపరచాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా వార్డుల వారీగా మురికివాడలను గుర్తించి ఎప్పటికప్పుడు ఆయా ప్రాంతాలను పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమాన్ని జీవీఎంసీ జోన్ 5 ఏసీపీ అరుణ వల్లి పర్యవేక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీ సిటీ ప్లానర్ నరేంద్ర, జాన్ 5 టౌన్ ప్లానింగ్ అధికారిణి శ్రీలక్ష్మి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ చిత్రప్రదర్శన

**పి.ఎం.పాలెం, ఆగస్టు 8 ప్రభాతవార్త**



అజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాత్మా గాంధీకి సంబంధించిన అరుదైన చిత్రప్రదర్శన నిర్వహించారు. ఈ చిత్ర ప్రదర్శనకు కృష్ణా కాలేజ్ రిటైర్డ్ అధ్యాపకులు జి.కే.సుబ్రహ్మణ్యం ఏర్పాటుకు సహకరించారు. ఈ చిత్ర ప్రదర్శన ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రాజబాబు, పి.ఎం.సి.చైర్మన్ బి.మీనా, సభ్యులు కే.పోలినాయుడు, ఎర్రినాయుడు పిల్లా సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యనారాయణ ఉద్యమ స్ఫూర్తి కొనసాగిస్తాం: సిఐటియు

**పాడేరు, ఆగస్టు 8, ప్రభాతవార్త**



గిరిజన ప్రాంతంలో ఎర్ర జెండా ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన ఎం.సూర్యనారాయణ 8వ వర్ధంతి సిఐటియూ ఆధ్వర్యంలో పాడేరు గిరిజన సంఘం కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు ఐ. సుందర రావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో గిరిజన హక్కులు, చట్టాలు అమలు చేయాలని ఆదివాసుల బాగుండాలని బాక్సైట్, చైనాక్లే వంటి పోరాటాల్లో కీలకపాత్ర పోషించారని, కాఫీ కార్మికులు, అంగన్వాడీ, ఆశ, మిడ్డే మిల్స్, అసంఘటిత కార్మికుల పోరాటంలో సూర్యనారాయణ కృషి మారువలేనిదని ఆదివాసీ హక్కులకోసం, కార్మిక చట్టాల కోసం పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టిబాబు, నర్సయ్య, ప్రభు, సత్తి, సింహాద్రి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## పేదల గడపల్లో సంక్షేమ వసంతం: ఎమ్మెల్యే

**పాడేరు, ఆగస్టు 8, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్‌లో పేదల గడపల్లో సంక్షేమ వసంతం విరాజిల్లుతుందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. అర్హత ఉన్న ప్రతి పేదవాడికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమే ఇవ్వగలుగుతున్నారని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. గొందూరు పంచాయితీలో డి.గొందూరు, కరకాపుట్టు, సూకూరుపుట్టు, గుర్రం పనుకు, కొక్కెలి గ్రామాల్లో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. 215 గడపల్లో శాసన సభ్యులు పర్యటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రజల చెప్పిన సమస్యలను వెంటనే పరిష్కరించారు. ఈ సందర్భంగా కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజా సమస్యలను, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును తెలుసుకొనేందుకుగానూ చేపట్టిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దయవల్ల నియోజకవర్గంలో ప్రజలందరినీ మనస్ఫూర్తిగా కలుసుకోగలుతున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. గడప గడపకూ మన ప్రభుత్వం ద్వారా ప్రజల మధ్య తనకు లభిస్తోన్న ఆదరాభిమానులను ఈ సందర్భంగా మీడియాతో పంచుకున్నారు. ప్రజా సమస్యలను మరింత లోతుగా తెలుసుకునే మంచి అవకాశం దక్కిందని, ప్రతి ఒక్కరిలో ప్రభుత్వంపై ఉన్న సద్భావనను తెలుసుకోగలుగుతున్నారని కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తెలిపారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో రోజులో 100 నుంచి 200 వరకూ ఇళ్లను సందర్శించినప్పుడు వారితో మాట్లాడుతున్నప్పుడు పేదలకు ప్రభుత్వం ఈ మూడేళ్లుగా చేస్తోన్న మేలును చూస్తుంటే ప్రతి గడపలోనూ సంక్షేమ వసంతంలా విరాజిల్లుతున్నట్టుగా ఉందని ప్రజలే స్వయంగా చెప్పడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఎంపీపీ కుంతురు కనక లక్ష్మి, డి.గొందూరు సర్పంచ్ రాంబాబు, కించూరు సర్పంచ్ రాంబాబు, గుజ్జల సర్పంచ్ చిట్టి బాబు, గుజ్జల ఎంపిటిసి నరసింహమూర్తి, మాజీ మండల అధ్యక్షులు కూడా సింహాచలం, మాజీ సర్పంచ్ దశమూర్తి, గవ్వాడ రాజారావు, ఊర్వశి రాణి, సర్పంచ్ నీలకంఠం, మాజీ సర్పంచ్ కూటంగి సూరిబాబు, రమా సత్యవతి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐఐటి జేఈఈ పరీక్షా ఫలితాలల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

**పాడేరు, ఆగస్టు8, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల శిక్షణా సంస్థ, మారికవలస, విశాఖపట్నం నందు శిక్షణ పొందుతున్న విద్యార్థులలో ఐఐటి జేఈఈ మెయిన్స్-2022 పరీక్ష ఫలితాలు విడుదలవ్వగా పరీక్షకు హాజరైన 30 మంది విద్యార్థులలో కొయ్యూరు మండలానికి చెందిన పి.శ్యామ్ ప్రసాద్ అనే విద్యార్థి రోబోటిక్స్ ఇంజనీర్ కావాలన్న లక్ష్యంతో కష్టపడి 96 పెర్సెంటైల్‌ను సాధించి అగ్రస్థానంలో నిలిచాడు. ఎ.ఇమ్మానుయేలు అనే విద్యార్థి 91 పెర్సెంటైల్‌ను సాధించాడు. సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కావాలన్న లక్ష్యం గల ఇమ్మానుయేలు డుంబ్రిగూడ గ్రామం, మండలానికి చెందిన నూకరాజు అనే వ్యవసాయ కూలీ కుమారుడు. అలాగే హుకుంపేట మండలానికి చెందిన కామయ్యపేట గ్రామానికి చెందిన రంజిత్ కుమార్ కుమారుడైన కొర్ర బాలరాజు 86 పెర్సెంటైల్‌ను సాధించాడు. సివిల్స్ సాధించడమే బాలరాజు లక్ష్యం అని తెలిపాడు. జి.కె వీధి మండలంలోని పెదవలస గ్రామానికి చెందిన ఎం.రాంబాబు కుమారుడైన ఎం.లోకేష్ అనే విద్యార్థి సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కావాలన్న లక్ష్యంతో కృషి చేసి 81 పెర్సెంటైల్‌ను సాధించాడు. మొత్తం 30 మంది విద్యార్థులలో 02 (ఇద్దరు) 90కి పైగా పెర్సెంటైల్‌ను సాధించగా, 02 (ఇద్దరు) విద్యార్థులు 80పైన పెర్సెంటైల్‌ను, 04 (నలుగురు) విద్యార్థులు 75కి పైగా, 02(ఇద్దరు) విద్యార్థులు 65కి పైగా పెర్సెంటైల్ సాధించారు. 13 మంది విద్యార్థులు ఎన్ఐటి సీట్లు సాధించడానికి అవకాశం ఉంది. మొత్తం 30 మంది విద్యార్థులు ఐఐటి జేఈఈ మెయిన్స్ -2022 పరీక్షకు హాజరు కాగా వారిలో 20 మంది విద్యార్థులు ఐఐటి అడ్వాన్స్‌డ్‌కు క్వాలిఫై అవ్వడం సంతోషదాయకంగా ఉందని శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్ ఎల్.శివ ప్రసాద్, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ విద్యార్థులకు పాడేరు ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ, డిప్యూటీ డైరెక్టర్ కొండలరావు అభినందనలు తెలిపారు.

## కోతుల బెడతతో నష్టపోతున్న దుకాణదారులు

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 8 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో పూజారి పాకలు, సెంటర్ పరిధిలోని ఇళ్లలోకి, దుకాణాలలోకి కోతులు చొరబడి సామాన్లు ధ్వంసం చేయడం, చిన్నపిల్లలపై దాడి చేయడం వంటివి చేస్తున్నాయని, వాటి బారి నుండి రక్షించాలంటూ స్థానికులు పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. కోతులను పట్టించి అడవుల్లో విడిచిపెడతామని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ హామీ ఇవ్వడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు.

## విద్యుత్ చట్ట సవరణ బిల్లును రద్దు చేయాలి

**నర్సీపట్నం, ఆగస్టు 8 ప్రభాతవార్త**

పెద్దబొడ్డేపల్లిలో ఉన్న విద్యుత్ కార్యాలయంలో ఉద్యోగులు భోజన విరామ సమయంలో ధర్నా చేశారు. కేంద్ర ప్రభుత్వం తెరపైకి తెస్తున్న విద్యుత్ చట్ట సవరణ బిల్లుకి వ్యతిరేకంగా ఈ ధర్నాను నిర్వహించడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనేక సంస్థలు, కర్మాగారాలు ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసేందుకు అనేక విధాలుగా ప్రయత్నాలు చేస్తుందని ఇప్పటికే ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగానే విద్యుత్ సంస్థను ప్రైవేటు వారికి కట్టబెట్టడం కోసం చూస్తుందని ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. ప్రైవేటు వ్యక్తులకు విద్యుత్ సంస్థలను అప్పజెప్పితే ప్రజలపై మరంత భారం పడుతుందని, అందరు ఏకమై పోరాటం చెయ్యాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయన్నారు. బిల్లు వెనుకకు తీసుకోకపోతే, పోరాటం తప్పదని వారు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ విద్యుత్ ఉద్యోగులు సమ్మె బాటలో ఉన్నారని తెలిపారు.



## సిఎంఓ ఆఫీస్ మెమో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి

**పాడేరు, ఆగస్టు 8, ప్రభాతవార్త**

ఆదివాసి ప్రాంతంలో ఆదివాసేతరులకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఎల్పీసీలను ఇళ్ళు స్థలాలు ఇవ్వడానికి తగిన చర్యలు తీసుకోవాలని, ఉన్నతాధికారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్యాలయం నుండి జారీచేసిన మెమోపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని పాడేరు ఐటీడీఏ వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ర్యాలీగా వెళ్లి నినాదాలు చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయం నుండి జారీచేసిన మెమోను తక్షణమే ఉపసంహరించుకోకపోతే ఆదివాసి ప్రాంతమంతా ఆందోళనలు చేయడానికి సిద్దంగా ఉన్నామని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య గిరిజన సమాఖ్య సహాయ కార్యదర్శి కూడ రాధాకృష్ణ, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోర్ర నర్సయ్య ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రభుదాస్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ముచ్చాల లక్ష్మణరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు కే చంటి బాబు, నాయకులు బి.రాజు గోపాల్, ఎం.సురేష్, గిరిజన సంఘం మండల కార్యదర్శి చిట్టిబాబు, సత్తిబాబు, ఎస్.ఎఫ్.ఐ నాయకులు చిన్నారావు, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి వినతి



**పాడేరు, ఆగస్టు8, ప్రభాతవార్త**

పాడేరు ఐటీడీఏ పరిధిలోని అభివృద్ధి పనులను త్వరత గతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, జి.మాడుగుల జెడ్పీటీసీ మత్స్యరాస వెంకటలక్ష్మి పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణను కోరారు. మాజీ ఎంపీపీ ఎం.వెంకట గంగ రాజు, సర్పంచ్ ఐ.హనుమంతురావు, లకే నర్సింహ మూర్తితో కలిసి పాడేరులోని ఐటిడిఏ కార్యాలయంలో పిఓ రోణంకి గోపాలకృష్ణని కలిసి పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. మిషన్ కనెక్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా చేపట్టిన రహదారులు నిర్మించాలని ఆమె పీవోను కోరారు. పాడేరు ఐటీడీఏ పరిధిలోని రహదారి సదుపాయం లేని గ్రామాల గురించి జెడ్పిటిసి తెలిపారు. పిఓ సానుకూలంగా స్పందించారని ఆమె పేర్కొన్నారు.

## ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురి అవుతున్నాయి

### బోర్డులు ఏర్పాటు చేయండి : జనసేన

**నర్సీపట్నం, ఆగస్టు 8 ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజన్న వీర సూర్య చంద్ర అధ్యక్షతన సోమవారం నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారికి నియోజకవర్గంలో పలు సమస్యలపై వినతిపత్రం అందించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమం గురించి వివరిస్తూ నర్సీపట్నం టౌన్‌తో పాటుగా నాలుగు మండలాల పరిధిలో కూడా విలువైన ప్రభు త్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయి. ఎవరైనా ఫిర్యాదు చేసిన తర్వాతనే వాటిపై దృష్టి సారి స్తున్నారు కానీ ముందుగానే బోర్డులు ఏర్పాటు చేసినట్లయితే ఈ సమస్య పునరావృతం కాదని అం తేకాకుండా ఫిర్యాదు చేసే వారిపై దాడులకు దిగుతున్నారని ఇలాంటి పరిస్థితులు రాకుండా బోర్డులు ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. అంతేకాకుండా రైతులు తమ పిల్లల చదువుల కోసం, పెళ్లిళ్ల కోసం బ్యాంకులో లోను అయితేనేమి విక్రయించడానికి అయితే నేమి వారి తాతల తండ్రుల కాలం నుంచి వచ్చినటువంటి భూమి వెబ్ లాండ్‌లో నమోదు కాలేదంటూ కార్యాలయాల చుట్టూ తిరుగు తున్నా సరే పని జరగడం లేదంటూ వాపోతున్నారని సచివాలయం పరిధిలో ఉన్నటువంటి సర్వే సిబ్బం ది వచ్చి సర్వే రిపోర్టు ఇచ్చినా సరే నెలలు తరబడి తన భూమి వెబ్‌లాండ్‌లో నమోదు కాలేదంటూ రైతులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉందని సంబంధిత సమస్యలపై తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాల్సి ఉండగా ఆర్డీవో భవాని శంకర్‌కి వినతిపత్రాలు అందించడం జరిగిందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం గ్రామీణ అధ్యక్షుడు చక్రవర్తి, టౌన్ అధ్యక్షులు గణేష్, కొత్త కోట రాజశేఖర్, గూడెపు తాతబాబు, రేగుబల్ల శివ, మాకి రెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా నెహ్రూ



**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 8 ప్రభాతవార్త**

గూడెంకొత్తవీధిలో జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి అఖిల భారతీయ ఆదివాసీ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు నెహ్రూ మడివితో పాటు ఆదివాసీ జెఏసీ నేతలు రాజబాబు, రామరావు దొర, అఖిల భారతీయ గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు, జెఏసిమండల నాయకులు హాజరౌతారని గూడెం కొత్తవీధి మండల గిరిజన ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కొర్ర మల్లేశ్వర్రావు తెలిపారు. మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరుపుతున్నామని, ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఆదివాసీల హక్కుల దినంగా భావించి ప్రతి ఆదివాసీ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని, ఆదివాసీల సమస్యలు, వాటి పరిష్కారం కోసం చర్చ జరుపుదామని, ఈ దినోత్సవానికి ప్రతి ఆదివాసీ బిడ్డా హజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## వంతెన పైకి వరద.. స్తంభించిన రెండు పంచాయితీల రాకపోకలు

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 8 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలంలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు మొండిగెడ్డ నుండి జర్రిల వెళ్లే ప్రధాన రహదారిలో వంతెనపై నుంచి భారీ వరద ప్రవహిస్తూ ఉండటంతో సుమారు 15 గ్రామాల రాకపోకలు స్తంభించిపోయాయి. మొండిగెడ్డ ప్రాంతములో పంటపొలాలు పూర్తిగా నీట మునిగాయి. అతిగా పడే వర్షాల వల్ల వ్యవసాయం పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని ఆ ప్రాంత ప్రజలు లబోదిబోమంటున్నారు.

## రిపోర్టర్ కుటుంబానికి గిడ్డి ఈశ్వరి పరామర్శ

**చింతపల్లి (నర్సీపట్నము)ఆగస్టు 8 ప్రభాతవార్త**



గత నెల 23న మృతి చెందిన చింతపల్లి ఓ టీవీ ఛానల్ విలేఖరి కుటుంబాన్ని సోమవారం పాడేరు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలన్నారు. మీకు ఎటువంటి కష్టం వచ్చినా మీ కుటుంబానికి నేను అండగా ఉంటానని ఆమె కుటుంబానికి ధైర్యాన్ని నింపారు. చల్లంగి జ్ఞానేశ్వరి, కంకిపాటి వీరన్న పడాల్, ఎస్ఎస్ ఉమర్ పాల్గొన్నారు.

## పూడికతీత పనులు ప్రారంభం

**చింతపల్లి(నర్సీపట్నం)ఆగస్టు 8ప్రభాతవార్త**




మండలం కేంద్రంలో డ్రైనేజీ పూడికతీత పనులు ప్రారం భించామని సర్పంచ్ పుష్పలత తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ చింతపల్లి ప్రతీ వీధిలోను, బస్సు స్టాండు చుట్టూ ప్రక్కల డ్రైనేజీల లోను ముమ్మరంగా పూడిక తీతలు తీయడం జరిగిందని దీనికి ప్రజలు పంచాయితీ సిబ్బందికి సహకరించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ లాలము సీతయ్య, కార్యదర్శి శ్రీనివాస్, వార్డు మెంబరు వేంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తామెప్పుడు ఆదివాసీల పక్షామే

### హెచ్ఆర్ఎఫ్, ఆదివాసీ జెఏసీ, గిరిజనుల ఉద్యోగుల సంఘం

**చింతపల్లి (నర్సీపట్నం) ఆగస్టు 8ప్రభాతవార్త**



తామెప్పుడు ఆదివాసీల పక్షానే ఉంటామని మానవ హక్కుల వేదిక, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు అన్నారు. మండలంలో గొందిపాకలు పంచాయితీ కేంద్రంలో సర్పంచ్ సాగిన వరలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు అధ్యక్షతన జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఉభయ రాష్ట్రాల మానవ హక్కుల వేదిక సమన్వయకర్త విఎస్ కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలైన 1/59, 1/70 ఎల్‌టిఆర్, పీసా చట్టం, అటవీ హక్కుల చట్టం పరంగా ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతంలో ఆదివాసీల ఇష్టం లేకుండా ఎటువంటి ప్రాజెక్టులు కట్టడానికి వీలులేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి జిల్లా కన్వీనర్ రామరావుదొర మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు బోనంగి పండుపడాల్ స్వగ్రామం లో ఆదివాసీలు ఆదివాసీ హక్కులు, చట్టాల కోసం పోరాడుతున్నారు తప్పా ఆదివాసీ దినోత్సవం జరుపుకోవడంలేదని, ఈ ప్రాంతంలో నిర్మాణం చేయబోతున్న హైడ్రోపవర్ ప్రాజెక్ట్‌కు వ్యతిరేకంగా పీసా గ్రామసభలు ఏర్పాటు చేసి బాక్సైట్ తరహాలోనే అడ్డుకొంటామన్నారు. అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముఖి శేషాద్రి మాట్లాడుతూ ఆదివాసీ చట్టాలు సక్రమంగా అమలు కాకపోవడం వలన ఆదివాసీలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. పవర్ ప్రాజెక్ట్‌ల వలన ఆది వాసీలకు నష్టాలే తప్పా, లాభాలు లేవన్నారు. పవర్ ప్రాజెక్టులలో ఉద్యోగులుగా ఆదివాసీలు కేవలం మూడు శాతం మాత్రమేనని ఉన్నారని అన్నారు. పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరీ మాట్లాడుతూ ఆదివాసీలకు వ్యతిరేకంగా ప్రభుత్వం ఎటువంటి కార్యక్రమాలు చేసిన ఆదివాసీ బిడ్డగా వారితో కలిసి పోరాడుతానన్నారు. లోచెల రామక్రిష్ణ, బోయిపల్లి సింహాచలం, గంగరాజు, రామూర్తి నాయుడు, రాంబాబు, లక్ష్మి పడాల్, కోటిబాబు, వీరభద్ర రాజు, కుశలవుడు, కనకరావు, అబ్బాయి నాయుడు గొందిపాకలు పంచాయితీ ప్రజలు పాల్గొన్నారు.

## మాడుగుల మండలంలో కరోనా బూస్టర్ డోస్

**మాడుగుల ఆగస్టు 8 ప్రభాతవార్త**



దేశవ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఇప్పటివరకు రెండు డోసులు వేసుకున్న ప్రతీ ఒక్కరికి బూస్టర్ డోస్ వేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో మాడుగుల మండలంలో కేజే పురం, కింతలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో అన్ని సచివాలయంలోనూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగానే సోమవారం కేజే పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల పది సచివాలయంలోను బూస్టర్ డోస్ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 350 మందికి బూస్టర్ డోస్ వేశారు. మండలంలో గల ఎంకోడూరు గ్రామంలో సచివాలయం వద్ద నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని కేజే పురం వైద్యాధికారి డా.ప్రసాద్ పాత్రుడు, గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు తదితరులు పాల్గొని పరిశీలించారు. ఇప్పటికే రెండు డోసులు వేసుకున్న ప్రతి ఒక్కరూ బూస్టర్ డోస్ వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి హెచ్ఎస్ రవికుమార్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రైవాడ, పెద్దేరు జలాశయాల ద్వారా 1500 కూసెక్కుల నీరు విడుదల

**మాడుగుల, ఆగస్టు 8 ప్రభాతవార్త**



ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు మూలంగా మాడుగుల నియోజవర్గంలో జలాశయాలు నిండుకుండలా తయారవుతున్నాయి. ఫలితంగా ముందు జాగ్రత్త దృష్ట్యా వివిధ జలాశయాల నుంచి నీరు విడుదల చేస్తున్నారు. వాటిలో భాగంగా దేవరపల్లి మండలం రైవాడ జలాశయం నుంచి సోమవారం 1200 క్యూసెక్కుల నీటిని రెగ్యులేటింగ్ గేటు ద్వారా శారదా నదిలోకి విడుదల చేశారు. ఈ జలాశయం పూర్తి నీటిమట్టం 114 మీటర్లు గాక కురుస్తున్న వర్షాలకు సోమవారం 1200 క్యూసెక్కుల నీరు జలాశములకు చేరగా అంతే మొత్తాన్ని తిరిగి విడుదల చేసినట్టు అధికారులు తెలిపారు. అలాగే మాడుగుల మండలం పెద్దేరు జలాశయం ద్వారా 268 క్యూసెక్కుల నీటిని సోమవారం విడుదల చేశారు. ఈ జలాశయం నీటిమట్టం 137 మీటర్ల కాగా సోమవారం 136.10కి చేరుకోవడంతోపాటు జలాశయం వద్ద 18 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవగా 268 జలాశయంలో చేరడంతో అంతే మొత్తాన్ని బయటకు విడుదల చేశారు. వీటిలో 188 క్యూసె క్కుల నీరు విలువ ద్వారా విడుదల చేయగా, 40 క్యూసెక్కులు రాచకట్టు, మరణాలు క్యూసెక్కులు ఆర్ఎంసి ద్వారా విడుదల చేసినట్టు పెద్దేరు ఏఈ సుధాకర్ రెడ్డి తెలిపారు.

## గవరవరం డైవర్షన్ రోడ్డుకు మరల గండి

### ఏటి పాలవుతున్న లక్ష రూపాయలు -బ్రిడ్జి ప్రారంభించాలంటూ ప్రజలు విజ్ఞప్తి



**చోడవరం ఆగస్టు 8 ప్రభాతవార్త**

చోడవరం మండలం గవరవరం నదిపై గల డైవర్షన్ బ్రిడ్జి మరలా గండి పడింది. దీంతో ప్రజలకు కష్టాలు మొదలయ్యాయి. ఇప్పటికే పలుమార్లు ఈ డైవర్షన్ రోడ్డు గండిపడడంతో సుమారు 80 లక్షల రూపాయల వరకు ఏటి పాలు అయ్యాయన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. చోడవరం మాడుగుల నియోజకవర్గం ప్రజలకు అటు విజయనగరం జిల్లాకు వెళ్లే ప్రజలకు గవరవరం బ్రిడ్జి ఒక వారధిగా ఉపయోగపడేది. అయితే 2012 హుద్‌హుద్ తుఫాన్‌లో ఈ బ్రిడ్జి కాస్త కూలిపోవడంతో అప్పటి నుంచి కూడా ఇరువైపులా రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బంది పడుతూనే ఉన్నారు. అయినప్పటికీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బ్రిడ్జి రహదారి పనులు పూర్తయ్యే వరకు తాత్కాలికంగా డైవర్షన్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. అయినప్పటికీ భారీ వర్షాలు వచ్చినా జలాశయం ద్వారా మీరు విడుదల చేసిన ఈ డైవర్షన్ బ్రిడ్జికి గండిపడుతూనే వస్తుంది. ఇప్పటికి ఆరుసార్లు ఈ డైవర్షన్ బ్రిడ్జికి గండిపడటం 80 లక్షల వరకు ఖర్చు చేయడం పరిపాటిగా మారిపోయింది. ప్రజలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సుమారు 15 కోట్ల రూపాయలతో నిర్మించిన బ్రిడ్జి పూర్తయినప్పటికీ రహదారి నిర్మించకపోవడంతో ప్రారంభం కాలేదు. డైవర్షన్ రహదారి మీదుగానే రాకపోకలు సాగిస్తున్న తరుణంలో ఈనెల ఏడో తేదీ రాత్రి భారీ వర్షాలతో పాటు జలాశయం నీరు విడుదల చేయడంతో మరొకసారి కోతకు గురైంది. దీంతో తీరు ప్రాంతాలు ప్రజలకు మరల కష్టాలు మొదలయ్యాయి. అయితే రోడ్డు నిర్మించకపోయినా కొత్త బ్రిడ్జి మీద నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. వేరే అవకాశం లేకపోవడంతో సోమవారం నుంచి కొత్త బ్రిడ్జి నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విప్ స్థానిక శాసన సభ్యులు ధర్మ శ్రీ తగు చొరవ చూపి కొత్త బ్రిడ్జి ప్రారంభోత్సవానికి వెంటనే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే రోడ్డు నిర్మాణం కూడా పూర్తి చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లేనియెడల డైవర్షన్ బ్రిడ్జిలు పేరుతో లక్షల రూపాయలు నీటిపాలు చేయకు తప్పదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కరాటే పోటీలో అరకు విద్యార్థిని ప్రతిభ



**అరకులోయ, ఆగస్టు 8 ప్రభాతవార్త**

మండలంలోని యండపల్లివలస సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కొర్ర అమృత జాతీయస్థాయి కరాటే పోటీలలో ప్రతిభ కనబర్చింది. విక్టరీ షుటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్గనైజర్ కిరణ్ నాయక్ నిర్వహించిన తెలంగాణ రాష్ట్రంలోని నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలంలోగల సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీలలో కమిటీ, కాటా విభాగాలలో మొదటి స్థానంలో నిలిచి రెండు బంగారు పతకాలు సాధించింది. వీటితో పాటు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో ఉత్తీర్ణత సాధించి పసుపు రంగు బెల్ట్ స్వాదినపరుచుకుంది. ఇంతటి ప్రతిభ కనబరిచిన అమృతతోపాటు ఆమె కోచ్ రాజు మాస్టర్‌ను ప్రముఖ సినీ నటులు సుమన్ తల్వార్, విక్టరీ షుటో కాన్ కరాటే అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆర్ మల్లికార్జునగౌడ్, ప్రముఖులు సురేష్, శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

## యువ సంఘర్షణ యాత్రకు విశేష స్పందన

**అరకులోయ, ఆగస్టు 8, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర యువజన శాఖ నిర్వహిస్తున్న యువ సంఘర్షణ యాత్ర శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం మీదుగా సోమవారం అల్లూరి జిల్లా అరకులోయకు చేరుకుంది. దీనిలో భాగంగా జరిగిన యాత్రకు విశేష స్పందన కన్పించింది. రాష్ట్రంలో వై.సి.పి శుష్క వాగ్దానాల అరాచకపాలను నిరసిస్తూ ఈ నిరసన యాత్ర చేపట్టినట్టు ఈ ర్యాలీ నిర్వాహకులు, రాష్ట్ర బిజెపి యువజన మోర్చా అధ్యక్షులు కేతినేని సురేంద్రమోహన్ ఈ సందర్భంగా తెలిపారు. అరకు, పాడేరు, మాడుగుల మీదుగా 11న విశాఖపట్నం చేరుకుంటుందన్నారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పన, మహిళా భద్రత కరువైందని అరకులోయ ర్యాలీలో ప్రసంగిస్తూ జిల్లా బిజెపి అధ్యక్షులు పాంగి రాజారావు అన్నారు. ఎన్నికల ముందు నేను ఉన్నాను.. నేను ఉన్నాను అంటూ వచ్చిన జగన్ అధికారంలోకి వచ్చాక పేద ప్రజల సమస్యలు పట్టించుకోలేదని, రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతూ కాలం గడుపుతుందని విమర్శించారు. రాష్ట్రంలో రెండు లక్షల 40 వేల ఉద్యోగాలు తీస్తామన్న ప్రభుత్వం ఒక్క ఉద్యోగం కూడా తీయలేదని, ప్రతి ఏడాది జాబ్ కేలండర్‌ను ప్రకటించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. అన్ని విధాలుగా వైసిపి ప్రభుత్వం ప్రజల జీవన ప్రమాణాలను దారుణంగా దెబ్బతీసిందని ఇంత ఘోరంగా విఫలమైన ప్రభుత్వాన్ని దూర పర్చవలసిన సమయం ఆసన్నమైందన్నారు. రాష్ట్ర బిజెపి యువ సంఘర్షణ యువత నిర్వహించిన భారీ బైక్ ర్యాలీకి యువకుల నుండి, గిరిజనుల నుండి విశేష స్పందన లభించటం గమనార్హం. మహిళలకు భద్రత కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. దిశా చట్టం, దిశ యాప్ అప్లోడ్ వరకే పరిమితమైందని మహిళలకు భద్రత కల్పించ లేకపోయిన వై.సి.పి ప్రభుత్వం తక్షణమే గద్దె దించేందుకు యువత ముందుకు సమాయత్తం కావాలనీ, ప్రజలందరూ ముందుకు రావాలనీ నినదిస్తూ, గిరిజన ప్రాంత గ్రామాలు పట్టణాల మీదుగా ఈ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రాష్ట్ర బిజెపి యువమోర్చా నాయకులు పెద్దలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో వైసీపీలోకి భారీ చేరికలు

**అరకులోయ, ఆగస్టు 8, ప్రభాతవార్త**



రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ప్రవేశపెడుతున్న అనేకమైన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, టిడిపి, తదితర ప్రతిపక్ష పార్టీ నాయకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతూ పార్టీ జెండా నీడను ఆశ్రయిస్తున్నారని అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ తెలియజేశారు. నిర్జీవమైన పార్టీలలో మనుగడను కొనసాగిస్తూ, తమ సమయాన్ని వృధా చేసుకోవద్దని, సజీవమైన సంక్షేమ ప్రభుత్వ పాలనకు సహకరించి రెండింతల సంక్షేమ అభివృద్ధికి గిరిజన ప్రజలంతా వారసులు కావాలని ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ పిలుపునిచ్చారు. ఈ దశలో మండలంలోని మాదల పంచాయితీ పరిధికి చెందిన సుమారు 40 మంది టిడిపి నాయకులతో పాటు ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద, గిరిజన నేత అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థాన్ని పుచ్చుకొని, వైసిపి జెండాను కప్పుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పాలనను మెచ్చి, వైసీపీని ఆశ్రయించిన నాయకులను సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే, తగిన సమయములో వారు తీసుకున్న నిర్ణయంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కుల, మతాలకు బేధాలకు ఏమాత్రం తావుండదని, కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకర్తకు సముచిత స్థానం తప్ప కుండా దక్కుతుందని ఆయన ఉద్ఘాటించారు. రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కలిసి పని చేద్దాం. సంక్షేమ ప్రభుత్వాన్ని పునర్నిర్మిద్దాం అని కార్యకర్తలకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఉత్తేజపరిచారు. ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణతో పాటు, అరకులోయ వైసిపి మండల అధ్యక్షులు కొర్రా గాసి, మాదల ఎంపి టీసి స్వాభిరామ్ చందర్, పద్మా పురం సర్పంచ్ పెట్టేలి సుష్మిత, వార్డు సభ్యులు ఎల్బీ కిరణ్ కుమార్, వైసిపి సీనియర్ నాయకులు శెట్టి అప్పాలు, సమర్ది రఘునాథ్, ఎంటీఆర్ సాంబా, కొర్రా రామారావు, గరం పూర్ణచందర్, కిల్లో సత్యానందం, స్వాభి రామ్మూర్తి, దురియా అప్పలస్వామి, శెట్టి గోపాల్, గురు మూర్తి (పాస్టర్), పాంగి నాగేశ్వరరావు, శెట్టి రామారావు, ఎస్.సోమేశ్ కుమార్, మహిళా నాయకురాళ్లు కార్తీకో అరుణ కుమారి (మాజీ ఎంపీపీ అరకులోయ), సమర్ది గులాబీ (మాజీ సర్పంచ్ పెదలబుడు), మండి లక్ష్మీ, మన్య ప్రగతి చారిటబుల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ బురిడీ రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి ఆధ్వర్యంలో స్మార్ట్ యోజన సంస్థ ఉద్యోగుల ధర్నా

**నర్సీపట్నం, ఆగస్టు 8 ప్రభాతవార్త**



ప్రభుత్వ ఉద్యోగుల పేరిట నిరుద్యోగు లను మోసగించి చేసిన లక్షలాది రూపాయలు తిరిగి చెల్లించాలని సోమవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో స్మార్ట్ యోజన సంస్థ ఉద్యోగుల ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డీవో భవానీ శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా 2018 కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్లానింగ్ డిపార్టుమెంట్ ప్రభుత్వ అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని, ప్రభుత్వాల నుంచి నిధులు ఉన్నాయని నిరుద్యోగ యువత వద్ద లక్షలాది రూపాయలు వసూలు చేశారన్నారు. దీనిలో భాగంగా స్మార్ట్ యోజన వెల్ఫేర్ సొసైటీ సంస్థ ప్రభుత్వ అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల పేరిట యువతను ఉద్యోగాల పేర ఆకర్షించి లక్ష లాది రూపాయలు వసూలు చేశారన్నారు. ఈ సంస్థలో పని చేసిన ఉద్యోగులకు 11 నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదన్నారు. ఇలా ప్రభుత్వ అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల పేరిట వసూలు చేసిన సంస్థ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, వసూలు చేసిన డబ్బులను తిరిగి చెల్లించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు ఎల్.వి.రమణ, ఏఐటియుసి పాడేరు డివిజన్ నాయకులు అమర్‌నాథ్, జనసేన నాయకులు దూలం గోపి తదితరులు పాల్గొన్నారు.

## స్పందనలో వచ్చే ఫిర్యాదులపై స్పందించాలి

**నర్సీపట్నం, ఆగస్టు 8 ప్రభాతవార్త**



స్పందనలో వచ్చే ఫిర్యాదులపై సంబంధిత శాఖల అధికారులు వేగంగా స్పందించాలని నర్సీపట్నం ఆర్డీవో భవానీ శంకర్ ఆదేశించారు. నిర్ణీత గడువులోగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. నూతనంగా నర్సీపట్నం ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించి తొలిసారిగా స్పందన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఫిర్యాదు దారులు ఆర్జితో పాటు ఆధార్ కార్డు సమర్పించాలని చెప్పారు. స్పందన కార్యక్రమంలో తహశీల్దార్ వివి రమణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 20 మంది సీఐల బదిలీ

**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)**

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో 20 మంది సీఐలను బదిలీ చేస్తూ సిటీ పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసారు. సిటీ విఆర్‌లో ఉండి ఎంవిపి పీఎస్ లా అండ్ ఆర్డర్ విభాగానికి అటాచ్ చేయబడిన కె.ఎన్.ఎస్.వి.ప్రసాద్‌కు అక్కడే పోస్టింగ్ ఇచ్చారు. అలాగే త్రీ టౌన్ పీఎస్ లా అండ్ ఆర్డర్ విభాగానికి అటాచ్ చేయబడిన కోరాడ రామారావుకు కూడా అక్కడే పోస్టింగ్ ఇచ్చారు. విఆర్‌లో ఉన్న ఎన్.సన్యాసిరావును పద్మనాభం పీఎస్ లా అండ్ ఆర్డర్‌కి, అక్కడ ఉన్న వి.శ్రీనివాసరావును స్టీల్ ప్లాంట్ శాంతిభద్రతల విభాగానికి, అక్కడ ఉన్న ఆర్.వి సత్యన్నారాయణ రెడ్డిని గాజువాక ట్రాఫిక్ సర్కిల్‌కు, అక్కడ ఉన్న బి.ఎమ్.డి ప్రసాద్‌ను విఆర్‌కి ఇస్తూ సీసీఎస్‌కి అటాచ్ చేసారు. అలాగే విఆర్‌లో ఉన్న ఎల్.భాస్కరావుని గాజువాక లా అండ్ ఆర్డర్‌కు, అక్కడ ఉన్న ఆర్.మల్లేశ్వరావుని స్పెషల్ బ్రాంచ్-1కు, అక్కడ ఉన్న వి. శ్రీనివాసరావుని ఫోర్త్ టౌన్ లా అండ్ ఆర్డర్‌కు, అక్కడ ఉన్న ఎన్.సాయిని సీసీఎస్-1కు, ఈస్ట్ సబ్ డివిజన్ క్రైమ్‌లో ఉన్న సిహెచ్. సింహాద్రి నాయుడుని ద్వారకా లా అండ్ ఆర్డర్‌కు, అక్కడ ఉన్న జీ.అప్పారావుని రేంజ్ విఆర్‌కు, సిటీ విఆర్‌లో ఉన్న డి.రమేష్‌ని నార్త్ సబ్ డివిజన్ క్రైమ్‌కు, అక్కడ ఉన్న సిహెచ్. సూరినాయుడుని ఈస్ట్ ట్రాఫిక్ సర్కిల్-1కు, అక్కడ ఉన్న ఆర్.వి ఆర్.కే చౌదరిని రేంజ్ విఆర్‌కు, సిటీ విఆర్ లో ఉన్న ఈ. నరసింహారావుని సీసీఆర్బీకి, అక్కడ ఉన్న సిహెచ్. ధనుంజయనాయుడుని స్పెషల్ బ్రాంచ్-2కు, విఆర్‌లో ఉన్న సీఎస్బి అటాచ్ కాబడిన మహ్మద్ సణుల్లాని స్పెషల్ బ్రాంచ్-3కు, విఆర్‌లో ఉంది పిసిఆర్‌కు అటాచ్ చేయబడినవి. గోపినాధ్‌ని పిసిఆర్‌కు, ఆర్.సత్యనారాయణని సీసీఎస్ కు అటాచ్ చేశారు.

# శ్రీకాకుళం వార్త

మంగళవారం 09 ఆగస్టు 2022

## ప్రజా సహకారంతోనే సీజనల్ వ్యాధుల నిర్మూలన

### – కమిషనర్ రామారావు



**పాలకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త :** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాకాల ప్రభావం కారణంగా విష జ్వరాలు సోకే ప్రమాదముందని, ప్రజా సహకరాంతోనే వ్యాధులను నిర్మూలించవచ్చని పాలకొండ నగరపంచాయతీ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మలేరియా అధికారి డాక్టర్ శ్రీనివాస్, అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ సత్యవతి, శానిటేషన్‌సెక్రటరీలు, హెల్త్ సెక్రటరీలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజలంతా తమ పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు. ప్రస్తుత సీజన్‌లో వైరల్ జ్వరాలతో పాటు మలేరియా, డెంగీ వంటి విషజ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మలేరియా అధికారి శ్రీనివాస్, డాక్టర్ సత్యవతిలు తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని జ్వర సూచనలు కనిపిస్తే వెంటనే దగ్గర్లో వున్న ఆసుపత్రికి వెళ్లి చికత్స చేయించుకోవాలన్నారు. అలాగే పట్టణంలో దోమల నివారణకు థెమీఫాస్, బిటిఐ పౌడర్, బెంజ్‌యురాన్ వంటి మందులను ఓపెన్ డ్రెయిన్స్‌లో పిచికారీ చేయిస్తున్నట్టు కమిషనర్ తెలిపారు. దోమల నియంత్రణకు ఫాగింగ్ చేయించాలన్నారు. మురుగునీటి కాల్వల్లో దోమలు గుడ్లను పెరగనివ్వకుండా అరికట్టేందుకు గంబుషియా చేపలను వదలేందుకు చర్యలు తీసుకున్నామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో పలు సచివాలయ సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతినగర్‌లో గుర్తు తెలియని మృతదేహం



**శ్రీకాకుళం క్రైం, ఆగస్టు 7 ప్రభాతవార్త :** నగరంలోని శాంతినగర్‌కాలనీలో కాలువ గట్టుపై గుర్తు తెలియని వ్యక్తి పడివుండటంతో 108 సిబ్బంది రిమ్స్ ఆసుపత్రిలో ఈ నెల ఐదో తేదీన ఉదయం 9 గంటలకు అడ్మిట్ చేసా రని, అదే రోజు 11 గంటలకు ఆ వ్యక్తి మృతి చెందినట్లు రిమ్స్ వైద్యులు తెలిపారు. మృతుడి కుడి చేతి మీద పవన్, జై జనసేన,సర్దార్, స్వస్తిక్ అనే పచ్చ బొట్టులు వేయించుకున్నాడు. తెలుపు రంగు కుర్రాడు, 5 అడుగుల ఎత్తు ఉన్నాడని రెండో పట్టణ ఎస్ఐ కె.వెంకటేష్ వివరాలు తెలిపారు. మృతుడు బంధువులు, స్నేహితులు ఎవరైనా గుర్తు పడితే టూటౌన్ పోలీసులకు సంప్రదించాలని కోరారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

### – ఎంఎల్ఎ కళావతి



**సీతంపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త** పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండలంలో ఈనెల 9వ తేదీన నిర్వహించబోయే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాలను జయప్రదం చేయాలని పాలకొండ ఎంఎల్ఎ విశ్వాసరాయి కళావితి పిలుపునిచ్చారు. సోమవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో పిఒ నవ్యతో పాటు ఆమె ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఎంఎల్ఎ మాట్లాడుతూ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాలు, పనుల ఏర్పాట్లపై చర్చించారు. ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. పిఒ బి.నవ్య మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నేతలు ఈ కార్యక్రమానికి తోడ్పాటునివ్వాలని, మంత్రులు, ఎంఎల్ఎలు, ఉన్నతాధికారులు విచ్చేస్తున్న ఈ దినోత్సవాన్ని మునుపెన్నడూ లేనివిధంగా నిర్వహించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ గిరిజన సంఘ నేతలు, వైసిపి నాయకులు, ఎంపిపి, జెడ్పిటిసి, వైస్ ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## వైద్యశిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ చిన్నారావు



**పాతపట్నం, ఆగస్టు 8 ప్రభాతవార్త** మండలంలోని పెద్దలోగిడి గ్రామంలో పెద్దలోగిడి యూత్ జెమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ దకర చిన్నారావు ప్రారంభించారు. గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరిగిన ఈ ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. కార్డియాలజిస్ట్ డాక్టర్ అరుణ్‌కుమార్, జనరల్ సర్జన్ డాక్టర్ అరుణ్‌కుమార్, జనరల్ సర్జన్ డాక్టర్ రాజేవ్వరి, జనరల్ మెడిసన్ డాక్టర్ వరుణ్‌లు ఈ శిబిరంలో పాల్గొని రోగులకు వైద్యసేవలందించారు. మత్తం 250 రోగులను పరీక్షించగా వీరిలో 60 మందిని జెమ్స్ ఆసుపత్రికి మెరుగైన చికత్స కోసం రిఫర్ చేశారు. రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించడమే కాకుండా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెమ్స ఆసుపత్రి అసిస్టెంట్ మేనేజర్ నారాయణరావు, ఏరియా మేనేజర్ మల్లేష్, పిఆర్ఒ అనిల్‌కుమార్, హిరమండలం ఎంఇఒ రాంబాబు, ఎంపిటిసి డి.జోగారావు, పంచాయతీ కార్యదర్శి పి.సునీల్‌కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు పంపిణీ



**ఇచ్ఛాపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఉచితంగా అందిస్తున్న ఉజ్వల యోజన గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేశారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండలం, మున్సిపాలిటీ పరిధిలో గ్యాస్‌కనెక్షన్లు అందజేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బుద్దాల నిర్మలారెడ్డి వీటిని అందజేశారు. తేలుకుంచినకు చెందిన మేరుగు శ్రావణి,మేరుగు రోజా, బుడ్డెపు కుమారి, మరాఠి మోహిని, జయ, మంగి హేమలత, దుంప ఈశ్వరి, బెల్లుపడకు చెందిన అనపాన రోజా, దాట్ల జ్యోతి, సిల్ల పద్మావతి, బోర ధనలక్ష్మి, కవితా సాహు, రెయ్యి లావణ్య, నీలాపు రుక్మిణి, లొద్దపుట్టినకు చెందిన కనిరెడ్డి దుర్గా తదితర 17 మందికి గ్యాస్ కనెక్షన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉలాసి ఎర్రయ్యరెడ్డి, బి.రామ్మూర్తి, భగవాన్, హేమలత, కృష్ణవేణి, సత్య, నీలవేణి, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుధ్యం పనులు



**కోటబొమ్మాళి, ఆగస్టు 8 ప్రభాతవార్త :** మేజర్ పంచాయతీ కోటబొమ్మాళిలో పారిశుధ్యం పనులు ఇఒ యోగేశ్వరరావు ఆధ్వర్యంలో ముమ్మరంగా చేపట్టారు. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం పడుతున్నప్పటికి ప్రకాష్‌నగర్ కాలనీ ఎంపియుపి పాఠశాల నుంచి కాలనీలోని కాలువలు పరిశుభ్రం చేశారు. చెత్తను తొలగించి ట్రాక్టర్‌పై డంపింగ్ యార్డుకు పారిశుధ్యం కార్మికులు తరలించారు. గ్రామంలోని అన్ని కాలువల్లోని చెత్తను తొలగిస్తామని ఇఒ తెలిపారు. ప్రకాష్‌నగర్ కాలనీలో జంగిల్ తొలగించమని కాలనీ వాసులు ఇఒ దృష్టికి తీసుకు వచ్చారు.

## శ్రీనివాస కాలనీలో బంగారం చోరీ



**రాజాం, ఆగస్టు 8 ప్రభాతవార్త :** రాజాం పట్టణంలోని శ్రీనివాస కాలనీలో భారీ చోరీ జరగడంతో పట్టణంలో ఒక్కసారిగా అలజడి నెలకొంది. ఒకే నెలలో రాజాంలో రెండుసార్లు చోరీ జరగడంతో స్థానికులు బిక్కు బిక్కుమంటూ ఇళ్లల్లో ఉండే పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు రాత్రి సమయంలో నిఘాను పటిష్టం చేసినా రాజాం పట్టణంలో వరుస చోరీలు జరగడం విస్మయానికి గురి చేస్తోంది. సిఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం శ్రీనివాసకాలనీలో నివాసం ఉంటున్న వారణాశి శ్రీనివాసరావు తమ పెద్ద కుమార్తె వివాహం కోసం ఆరవ తేదీ సాయంత్రం నిశ్చయం కావడంతో కుటుంబంలో ఉన్న వారంతా నిన్న రాత్రి శుభకార్యం ముగించుకుని వచ్చేటప్పటికి మేడపై ఉన్న కిటికీలు గుర్తు తెలియని వ్యక్తులు తొలగించి విలువైన వెండి, బంగారునగలు దోచుకెళ్లారు. సంఘటనకు సంబంధించిన వివరాలను క్లూస్‌టీం సహాయంతో వివరాలు సేకరిస్తున్నామని, వెండి, బంగారం ఎంత మొత్తంలో పోయిందని వివరాలు సేకరిస్తున్నామని త్వరలో దుండగులను పట్టుకుంటామని సిఐ రవికుమార్ మీడియాతో పేర్కొన్నారు. అయితే ఈ చోరీకి సంబంధించి పది తులాలకు పైగా దోచుకుని వెళ్లారని కుటుంబ సభ్యులు తెలిపారు.

## మంత్రి డాక్టర్ సీదిరిని కలిసిన రామకృష్ణాపురం రైతులు



**పలాస, ఆగస్టు 8 ప్రభాతవార్త :** గత రెండు వారాలుగా రామకృష్ణాపురంలో భూములకు సంబంధించి తమ భూములను ప్రైవేటు వ్యక్తులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ఆక్రమించుకోవడం జరిగిందని, సమగ్రమైన సర్వే జరిపించి మా భూములు మాకు అప్పగించండని రైతులు సోమవారం మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును తన కార్యాలయంలో కలిసి కోరడం జరిగింది. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తక్షణమే మండల తహశీల్దార్ మధుసూదనరావును పిలిపించి రైతుల అనుభవంలో ఉన్నాయో ఆయా భూములను సమగ్రమైన సర్వే జరిపించి వారి స్థలాలను వారికి చూపించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే రీ సర్వే సమయంలో ఈ భూములపై రైతులకు సంపూర్ణ హక్కులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

## అమ్మవారి మండప నిర్మాణానికి చింతాడ ఆర్థిక సాయం



**కొత్తూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త** కొత్తూరు మండలంలోని గూనభద్ర ఆర్అండ్ఆర్ పంచాయతీ (గదబపేట)లో పాతపట్నం అమ్మవారి మండపం నిర్మాణానికి కొత్తూరు మండల పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ తన వంతుగా ఆదివారం తన స్వగ్రామైన గులివిందల పేటలో ఆలయ కమిటీ సభ్యులకు మండప నిర్మాణానికి 10వేల రూపాయల నగదును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణను కలిసిన వారిలో ఆలయ కమిటీ సభ్యులతోపాటు గూనభద్ర ఆర్అండ్ఆర్ కాలనీ సర్పంచ్ పెదకోట సాధు బాబు సి.హెచ్.సత్యంలు కూడా ఉన్నారు.

## సిరిపురం విద్యార్థుల ప్రతిభ

**సంతకవిటి, ఆగస్టు 8 ప్రభాతవార్త :** శ్రీకాకుళంలోని కోడిరామ్మూర్తి స్టేడియంలో ఈ నెల 7వ తేదీన జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించిన సౌత్‌జోన్ జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో సిరిపురం జెడ్పీహెచ్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటి మంచి ప్రతిభ కనబరిచారని హెచ్ఎం వజ్జ వెంకటరావు తెలిపారు. అండర్ 14 విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో బి.సోనియా ప్రథమ, ఆర్‌స్వాతి ద్వితీయ స్థానం, 600 మీటర్లు పరుగు పందెంలో బి.సోనియా ద్వితీయస్థానం, షాట్‌ఫుట్ త్రోలో కె.హారిక ప్రథమ స్థానం, బాయ్స్ షాట్‌ఫుట్ త్రోలో జి.రాజేష్ ద్వితీయ స్థానం సంపాదించారు. అలాగే లాంగ్‌జంప్ బాయ్స్ విభాగంలో సి.హెచ్.యశ్వంత్ ద్వితీయ స్థానం, జి.రాజేష్ తృతీయస్థానం సాధించారు. లాంగ్‌జంప్ అమ్మాయిల విభాగంలో ఆర్‌స్వాతి తృతీయస్థానం, అలాగే ఈ పాఠశాలకుచెందిన పూర్వ విద్యార్థులు అండర్ 18 విభాగంలో 100 మీటర్ల పరుగుపందెంలో జి.వాసుదేవరావు ద్వితీయస్థానం, 400 మీటర్లు పరుగు పందెంలో జి.రాజశేఖర్ ద్వితీయ స్థానం, లాంగ్‌జంప్‌లో వి.రాజశేఖర్ ద్వితీయ స్థానం, జి.వాసుదేవరావు తృతీయస్థానం,ట్రిపుల్‌జంప్‌లో జి.వాసుదేవరావు ద్వితీయ స్థానం, అండర్ 18 అమ్మాయిల విభాగంలో 800మీటర్లు పరుగు పందెంలో బి.వెంకటలక్ష్మి మొదటి స్థానం, డిస్కస్‌త్రోలో బి.వెంకటలక్ష్మి మొదటి స్థానం సాధించారు. గెలుపొందిన విజేతలకు పాఠశాల ఇన్‌చార్జ్ హెడ్‌మాస్టర్ ఇ.మహాలక్షుమయ్య, విద్యాకమిటీ చైర్మన్ కర్రి రాఘేంద్ర, సర్పంచ్ డి.తిరుపతిరావు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి : ఎపిఎం



**ఆమదాలవలస, ఆగస్టు 8 ప్రభాతవార్త :** ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మన భారత 75 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15వ తేదీన గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రతి స్వయంశక్తి సంఘ సభ్యురాలు ఇంటి పైన జాతీయజెండా ఎగురవేయాలని, ఈ వేడుకలో కుటుంబ సభ్యులంతా పాల్గొని దేశభక్తిని చాటాలని వైఎస్సార్ క్రాంతిపథం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో హర్‌ఘర్ తిరంగా ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరాలని కోరుతూ మన జాతీయ జెండా త్రివర్ణ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటి మీద, ప్రభుత్వ ప్రైవేటు అన్ని రకాల కార్యాలయాలపై జెండా ఎగురవేసి జాతీయ భావాన్ని పెంపొందింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్లు రమణ, చంద్రరావు, సుభద్రతో పాటు విఒఎలు, అకౌంటెంట్ కళ్యాణి, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి



**వీరఘట్టం, ఆగస్టు 8 ప్రభాతవార్త** ఈ నెల 16 నుంచి 31వ తేదీ వరకు నట్టల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోనేలా చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి.మాణిక్యరావు ఆదేశించారు. సోమవారం స్థానిక పశువుల ఆసుపత్రిలో సచివాలయ ఆసుపత్రుల సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. మండలంలోని బిటివాడ, వీరఘట్టం, తూడి పశువుల ఆసుపత్రుల పరిధిలో 35 వేలు గొర్రెలు, మేకలు ఉన్నాయన్నారు. వీటికి ప్రభుత్వం ఏడాదిలో రెండు పర్యాయాలు డివార్మింగ్ చేసేందుకు అవకాశం కల్పిస్తుందన్నారు. మండలంలో ముందస్తు ప్రణాళికలతో అన్నింటికి నట్టల నివారణ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ పి.చైతన్యశంకర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నౌపడ ఉన్నత పాఠశాలను ఎంఇఒ ఆకస్మిక తనిఖీ



**సంతబొమ్మాళి, ఆగస్టు 8 ప్రభాతవార్త :** నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంఇఒ జె.చిన్నవాడు పరిశీలించారు. జూలై 27న వార్త పత్రికలో అధ్వాన్న (మధ్యాహ్న) భోజనం అనే శీర్షికన వెలువడిన వార్తకు డిఇఒ జి.పగడాలమ్మ స్పందించి నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో ఆహార నాణ్యతను పరిశీలించాలని ఎంఇఒకు ఆదేశాలు జారీ చేశారు. డిఇఒ ఆదేశాల మేరకు ఎంఇఒ సోమవారం నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న ఆహార భోజనం పరిశీలించారు. ఆహార నాణ్యత పక్కగా ఉండాలని నిర్వాహకులకు హెచ్చరించారు. ప్రభుత్వం సూచించిన మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. వంటశాల శుభ్రంగా ఉంచాలని, భోజనం అమలు తీరును మార్చాలని అన్నారు. కర్రల పొయ్యిపై వంట చేయడంతో అసహనం వ్యక్తం చేస్తూ గ్యాస్ మీద ఎందుకు వంట చేయడం లేదని ప్రశ్నించారు. వంట నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ నుంచి వివరణ తీసుకుని నివేదికను డిఇఒకు అందిస్తామని, మరో 15 రోజులు మధ్యాహ్న ఆహార భోజన పథకంపై నిఘా పెడతామని మళ్లీ ఫిర్యాదులు వస్తే ఇప్పుడున్న నిర్వాహకులును తొలగించి కొత్త నిర్వాహకులను ఏర్పాటు చేస్తామని, నిర్వాహకులకు ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దశరధి, విద్యకమిటీ చైర్మన్ పిట్ట కోటి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి



**కంచిలి,ఆగస్టు 8 ప్రభాతవార్త :** 17 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని తహశీల్దార్ సత్యవతి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బిఎల్‌ఒలతో ఓటుకార్డులపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు కార్డుకు ఆధార్‌కార్డు లింక్ చేసుకోవచ్చని, దీనికి ఫారం 6బి నింపి ఆగస్టు 1 నుంచి ఓటరు ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో నమోదు చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుల్లో రాణించాలి : ఎంపిపి నిమ్మన

**సోంపేట/కంచిలి, ఆగస్టు 8 ప్రభాతవార్త :** విద్యార్థులు చదువుల్లో రాణించాలని ఎంపిపి డాక్టర్ నిమ్మన దాసు పేర్కొ న్నారు. సోమవారం సోంపేట గ్రామంలో గల ఎస్‌సి బాలికల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అమ్మఒడి, విద్యాకానుక అందరికీ వస్తుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి తరగతి గదిని పరిశీలించి భోజనం, మంచినీటి సౌకర్యాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు ఎంపిడిఒ బెందాళం వెంకటరమణ, వార్డెన్ విజయలక్ష్మి, తోట ఢిల్లీ,తంగుడు సురేష్, జక్కం రమేష్, దుర్గారావు, జయరాం తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవంపై వ్యాసరచన పోటీలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త :** ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలు నిర్వహించారు. శాంతి నికేతన్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవంలో విద్యార్థుల పాత్ర అనే అంశంపై పోటీలు నిర్వహించారు. న్యాయసేవాధిసంస్థ ఆధ్వర్యంలో న్యాయవాది దక్కత కృష్ణమూర్తిరెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సురేఖ, శంకర్‌రెడ్డి, పద్మజ, తదితరులు పాల్గొన్నారు. 60మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. స్థానిక జెసిఐ సంస్థ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8, 10 తరగతుల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. హెచ్ఎం బి.వి.త్రినాధరావు బహుమతులు అందజేశారు. 20 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెసిఐ అధ్యక్షులు ఢిల్లేస్, సంతోష్, మల్లేస్, తదితరులు పాల్గొన్నారు. జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో 8నుంచి 10 తరగతుల విద్యార్థులకు దేశభక్తి గీతాల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జోహార్‌ఖాన్, ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, హెచ్ఎం రషీదాసుల్తానా, మేనేజర్ ప్రమోద్, ఎఒ ప్రేమ్‌ఖాన్, పిఇటి కైలాస్ పండా పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాలు వారోత్సవాలు



**సంతబొమ్మాళి, ఆగస్టు 8 ప్రభాతవార్త :** మండలంలో రాజపురం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ పిఒ శోభారాణి ఆధ్వర్యంలో పిల్లల తల్లులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ తల్లిపాలుకు మించిన ఆహారం మరొకటి లేదన్నారు. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టించాలన్నారు. తల్లిపాలలో వ్యాధి నిరోధకశక్తి ఉంటుందన్నారు. అలాగే అంగన్వాడీ కార్యకర్తలతో మాట్లాడుతూ ఏ సెక్టార్‌లోనైనా లోపాలు కనిపిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జలజాక్షి, సర్పంచ్ ప్రతినిధి సావిత్రి, ఎఎన్ఎం లక్ష్మిరాజ్యం, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్పస్వామి వార్షికోత్సవం



**సారవకోట, ఆగస్టు 8 ప్రభాతవార్త :** మండలం కోదడ్డపనస గ్రామ కొండపై వెలసిన అయ్యప్పస్వామి వార్షి కోత్సవం సోమవారం వైభవంగా నిర్వ హించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఉదయం నుంచి అయ్యప్ప స్వామికి అభిషేకాలు, విశేషపూజలు, అలంకరణ, నక్షత్రహారతి మరియు భక్తి పాటలు, భజన కార్యక్రమాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వైభవంగా కార్యక్రమాన్ని జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై అయ్యప్పస్వామిని దర్శించుకుని పూజలు జరిపారు.

విజయనగరం వార్త 25

మంగళవారం, 09 ఆగస్టు 2022 పార్వతీపురం మన్యం

# ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి



పార్వతీపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త : మేము పని చేయడానికి వ్యతి రేకులం కాదు ఈ రోజు రాష్ట్రంలో కరోనాను జయించామంఏ అందుకు ఎఎన్ఎంల కృషి ఫలితమేనని ప్రభుత్వం గమనించాలని ఎపి ఎన్జీవో నాయకులు కిశోర్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా ఎ.ఎన్.ఎంలకు న్యాయం చేయాలని కోరుతూ పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్‌కు వంద మంది ఎ.ఎన్.ఎంలతో వారి సమస్యలు పరిష్కారం చేయాలని ఎపిఎన్జీఒ అధ్యక్షుడు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కిశోర్ మాట్లాడుతూ నేడు వైద్య ఆరోగ్యశాఖలో దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఫస్ట్ ఎ.ఎన్.ఎంలను, రెగ్యులర్‌కు ఎ.ఎన్ఎంలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని ఎన్నో సంవత్సరాలుగా గిరిజన ప్రాంతాల్లో పని చేసిన ఎ.ఎన్.ఎంలకు మళ్ళీ రూరల్ నుంచి గిరిజన ప్రాంతాలను పంపించడానికి ఈ ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేస్తుందని దీనిని తీవ్రంగా మేము ఖండిస్తున్నామని పని చేయడానికి మేము ఎప్పుడు వ్యతిరేకం కాదని ప్రభుత్వ నిబంధన ప్రకారం రెగ్యులర్ ఎ.ఎన్.ఎంలకు న్యాయం చేయాలని మేము ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఎ.ఎన్.ఎంలకు సచివాలయాలకు చేస్తున్న బదలాయింపులో మ్యాపింగ్ చేసి బాధ్యతలు సంబందిత వైద్య అధికారులకు ఇవ్వడం జరిగింది. చాలా మంది వైద్యాధికారులు రూల్స్‌కు వ్యతిరేకంగా మ్యాపింగ్ చేయడం జరిగిందని కాబట్టి తక్షణమే మ్యాపింగ్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ రెగ్యులర్ ఎఎన్ంలతో పాటు సమానంగా జీరో పద్ధతిలో కౌన్సెలింగ్ నిర్వహించాలని అందరికీ సమానంగా రూల్స్ వర్తించే విధంగా కౌన్సెలింగ్ జరపాలని ఏపి ఎన్జీఒ నాయకులు కిశోర్ కోరారు. ఈ సందర్భంగా ఈ రోజు రాష్ట్రంలో రెండు సంవత్సరాల్లో కరోనా నుంచి ప్రజలను కాపాడి మనం జయించామంటే ఎ.ఎన్.ఎం సేవలే కారణమని ప్రభుత్వం గుర్తించాలన్నారు. రెగ్యులర్ పనిచేస్తున్న సచివాలయాల్లోనే వారిని నియమించి అందరికీ తగు న్యాయం చేయాలని ఎవరికీ నచ్చే విధంగా మ్యాపింగ్ నిర్వహించి బదిలీ చేస్తే ఊరుకునేది లేదని దీనిపై తీవ్రమైన పోరాటం చేస్తామని ప్రభుత్వానికి మనవి చేస్తున్నామని కిశోర్ అన్నారు.

# అధిక దిగుబడులు సాధించడానికి సేంద్రీయ కార్బన్ ఉండాలి



పాచిపెంట, ఆగస్టు 8 ప్రభాతవార్త : అధిక దిగుబడులు సాధించాలంటే భూమిలో సేంద్రీయ కార్బన్ అధిక శాతం ఉండాలని జిల్లా వ్యవసాయశాఖ ఎడిఎ శారద రైతులకు సూచించారు. మండలంలో సోమవారం పి.కోనవలస రైతు భరోసా కేంద్రం పరిధిలోగల చెరుకుపల్లి గ్రామం పొలంబడి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ పచ్చిరొట్ట పశువులు పంట వానపాముల ఎరువులు వాడటం వలన మన ద్రవ జీవామృఉలను వినియోగించడం ద్వారా భూమిలో సేంద్రీయ పదార్థాన్ని పెంచి భూమిని సారవంతం చేయవచ్చని జిల్లా వ్యవసాయాశాఖ ప్రాంతీయ ఎడిఎ శారద అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ భూమిని సారవంతం చేసుకోవాలని విచక్షణ రహితంగా ఎరువులను వాడకూదని దమ్ముల్లో 17 కిలోల పొటాస్ తప్పనిసరిగా వేసుకుంటే చీడపీలు తగ్గడమే కాకుండా నాణ్యమైన దిగుబడులు వస్తాయని తెలిపారు. స్థిరమైన దిగుబడులు పొందాలంటే వరుసలలో నాటులు వేసుకోవాలని అంతేకాకుండా ఒక చదరపు మీటర్లు కనీసం 33 కుదుర్లు ఉండేటట్టుగా చూసుకోవాలని ఒక్కొక్క కుదురుకు రెండు, మూడు మొనలను మాత్రమే నాటుకోవాలని ఆమె రైతులకు తెలిపారు. నత్రజని యూరియా ఎరువులు మూడు దఫాలుగా పంట పొలాల్లో వేసుకోవాలని ఆమె అన్నారు. నాటిన వారం రోజులకు మళ్ళీ పిలక దవలో చివరగా చిరు పొట్ట దశలో 25కేజీలు చొప్పున ఎరువులు వినియోగించాలని ఆమె తెలిపారు. రైతులు కాంప్లెక్స్ ఎరువులను అదికంగా వాడినట్లయితే భూమిలో పోషకాల అసమతుల్యత ఏర్పడి జింకు ఇసుము వంటి సూక్ష్మ పోషక లోపాలు ఏర్పడతాయని దీనివలన దిగుబడులు తగ్గడమే కాకుండా రైతులకు అదనపు ఖర్చు అవుతుందని రైతులకు ఆమె సూచించారు. కాబట్టి ప్రతి రైతుభరోసా కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయశాఖ రైతుసిబ్బంది సిఫారసు మేరకే ఎరువులు వాడుకోవాలని తెలిపారు. రైతు నవరాల జయమ్మ మాట్లాడుతూ ప్రకృతి సేద్యంతో రెండు బస్తాల అధిక దిగుబడి సాదించానని గ్రామంలో ప్రకృతి సేద్యాన్ని విస్తరించే కార్యక్రమాలు చేయాలని కోరారు. అనంతరం వరి గట్ల మీద నాటుకోవడానికి ఉచితంగా కంది విత్తనాలను రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కె.తిరుపతిరావు, ఉప సర్పంచ్ నరసింహమూర్తి, వి.ఎ.ఎ.నాగమణి, ప్రకృతి సేద్య సిబ్బంది అప్పారావు, సురేష్ పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కులకు రక్షణ కల్పించాలి



సాలూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త : సాలూరు పట్టణ సిఐటియు కార్యాలయంలో గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు మంచాల శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం ఆదివాసీ దినోత్సవం సభ జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా అద్యక్షులు సీదరపు అప్పారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గిరిజన చట్టాలను హక్కులను కాలరాస్తున్న చట్టాలను నిర్వీర్యం చేస్తూ చట్టాలను ఉల్లంఘించి గిరిజన జీవనమే ప్రశ్నార్థకంగా మార్చే ప్రయత్నం చేస్తుందన్నారు. ఇప్పటికైనా ఆదివాసీ హక్కులు సక్రమంగా అమలు చేయాలని రక్షణ కల్పించాలని, విద్య,వైద్యం రోడ్లు వంటి సమస్యలు స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయినా ఇప్పటికీ వైద్యం కోసం డోలీ మోతలు తప్పడం లేదన్నారు. అన్ని గిరిజన గ్రామాలను షెడ్యూల్ గ్రామాలుగా గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ మండలాధ్యక్ష గెమ్మెల జానకీరావు, సుకురు గంగయ్య, ప్రజాసంఘాలు నాయకులు మర్రి శ్రీనివాసరావు, కోరాడ ఈశ్వరరావు, ఎన్.వై.నాయుడు, చింత జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జి.టి.పేట హైస్కూల్‌ను తనిఖీ చేసిన ఎంపిడిఓ

మెంటాడ, ఆగస్టు 8 ప్రభాతవార్త : మండలంలోని జి.టి.పేట పంచాయతీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం ఉదయం మండల ఎంపిడిఒ త్రివిక్రమరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా ఎంపిడిఒ స్కూల్ పిల్లల హాజరు పట్టికను పరిశీలించగా మొత్తం 133 మంది పిల్లలు ఉండగా సోమవారం 121 మంది పిల్లలు హాజరవ్వడం జరిగిందని తెలుసుకున్నారు. హైస్కూల్‌లో మినరల్ వాటర్‌ప్లాంట్ పనిచేస్తుందో లేదో అని స్కూల్ ప్రదానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ఉపయోగించే మరుగుదొడ్లు, మధ్యాహ్నం పూట ప్రదాన ఉపాధ్యాయులు అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ఉపయోగించి మరుగుదొడ్లు, మధ్యాహ్నం పూట పిల్లలకు భోజనం సదుపాయాలను పరిశీలించిన ఆయన నిర్వాహకులు మంచి భోజనం పిల్లలకు అందించాలని పిల్లల భోజనం విషయంతో తప్పిదం జరిగితే సహించేది లేదని తెలియజేశారు. అనంతరం మధ్యాహ్నం భోజనాలను రుచులు చూసి భోజనాలు బాగున్నాయంటూ సంతృప్తి వ్యక్తం చేశారు. హైస్కూల్ ఆవరణలో నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ పనులపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ త్రివిక్రమరావుతో పాటు హైస్కూల్ ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

# రెండు రోజులుగా ఎడతెరపి లేని వర్షం



కురుపాం, ఆగస్టు 8 ప్రభాతవార్త : కురుపాం ఏజెన్సీ ప్రాంతంలో గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తుంది. సోమవారం ఉదయం నుంచి కురుపాం, నీలకంఠరాజపురం, మొండెంఖల్, జి.శివడ ఏజెన్సీ ప్రాంతంలో ఏకదాటిగా కురుస్తుంది. రైతులు వరి ఉడుపులు పోయటం ముమ్మరం చేశారు. ఇంతవరకు వర్షాలేక రైతులు ఆందోళన చెందారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వర్షాలు పడటంతో రైతులు ఊపిరిపీల్చుకున్నారు. చెరువులలో నీరు చేరి పూర్తిగా నిండాయి. వాగులు పొంగిపోర్లుతున్నాయి.

# మళ్లీ ఎయి'డెడ్'...!



## తెరపైకి ఎయిడెడ్ పాఠశాలల మూసివేత అంశం..!

విజయనగరం కలెక్టరేట్, ఆగస్టు 8 ప్రభాతవార్త : పేద విద్యార్ధులకు అతి తక్కువ ఫీజులతో ఉత్తమ బోధన అందించి వారి జీవితానికి బంగారు బాటలు వేసే ఎయిడెడ్ విద్యాసంస్థలు మనుగడ ప్రశ్నార్ధకమైంది. నూతన విద్యా విధానం పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలు విద్యార్ధుల పాలిట శాపంగా మారుతున్నాయి. అప్పట్లో ఎయిడెడ్ విద్యాసంస్థల మూసివేతకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీంతో విద్యార్ధుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురుకావడంతో కాస్త వెనక్కు తగ్గింది. ఎయిడెడ్ పాఠశాలలను కొనసాగించకుండా ఆయా యాజమాన్యాల ముందు రెండు ఆప్షన్లను ఉంచింది. ఉన్నపళంగా ప్రభుత్వానికి ఆస్తులు అప్పగించి విలీనం చేయడం లేదా ప్రవేటుగా నడుపుకోవడం. ఈ ప్రతిపాదనపై భిన్న అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. దరిమిలా పలు యాజమాన్యాలు ప్రభుత్వానికి సరెండర్ చేయాలని కోరుతూ దరఖాస్తు చేయడం జరిగింది. ఈ విధంగా ఉమ్మడి జిల్లాలో ఆర్సీఎంకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్ధులతో కలిసి మొత్తం 12 పాఠశాలలను సరెండర్ చేయాలని కోరడం జరిగింది. వీటిలో విజయనగరం జిల్లాలో 8 పాఠశాలలు, పార్వతీపురం జిల్లాలో 4 పాఠశాలలున్నాయి. ఉమ్మడి జిల్లాలో 91 ఎయిడెడ్ పాఠశాలల్లో 69 మాత్రమే ప్రస్తుతం నడుస్తున్నాయి. ప్రభుత్వానికి ఆస్తులు అప్పగించేందుకు 8యాజమాన్యాలు ముందుకొచ్చాయి. ఇక ప్రభుత్వంలో విలీనం చేయడం ఇష్టం లేని సంస్థలు ప్రైవేటుగానే కొనసాగేందుకు నిర్ణయించుకున్నాయి. ఇలా ప్రైవేటుగా 21 మారాయి. ఇంకా 40వరకు ఎయిడెడ్‌లో నడుస్తున్నాయి. 1962లో విజయనగరం కోటలో ఏర్పాటైన డిగ్రీ కళాశాల తొలి మహిళా కళాశాలగా గుర్తింపు పొందింది. ఈ కళాశాలను ప్రభుత్వానికి సరెండర్ చేయడం జరిగింది. ఇక రాష్రంలోనే ప్రముఖ డిగ్రీ కళాశాలగా పేరుపొందిన ఎమ్మార్ డిగ్రీ కళాశాల లో ప్రవేశాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో పేరులేకపోవడంతో విద్యార్ధులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర రాష్ట్రేతర ప్రాంతాలకు చెందిన వేలాది మంది విద్యార్ధులు ఇక్కడ చదివి ఉన్నత స్థానాలలో స్థిరపడి వివిధ రంగాలలో సేవలందిస్తున్నారు. అంతటి గొప్ప చరిత్ర కలిగిన ఎమ్మార్ కళాశాల మనుగడపై నీలినీడలు కమ్ముకోవడంతో విద్యార్ధులు తీవ్ర నిరాశా నిస్పృహలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పలు విద్యార్ధి సంఘాలు అడపాదడపా కళాశాల ఎదుట ఆందోళనా కార్యక్రమాలు చేపడుతున్న సంగతి తెలిసిందే. అప్పటి మాన్సాస్ ఛైర్‌పర్సన్‌గా పని చేసిన సంచయిత గజపతి ఎమ్మార్ కళాశాలను ఎత్తివేయాలన్న ఆలోచన చేయడంతో అప్పట్లో పెద్దఎత్తున రాజకీయ దుమారం చెలరేగింది. మరోవైపు నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా 1నుండి 3 తరగతుల పాఠశాలలను సమీప ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసే ప్రక్రియకు దాదాపుగా అన్ని ప్రాంతాలలోనూ తీవ్రంగా ప్రతిఘటన ఎదురవుతోంది. పాఠశాలల విలీనంపై చిన్నారులు రోడ్లపైకి వచ్చి తమ ఆవేదనను వ్యక్తం చేస్నున్నారు. విద్యార్ధుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా పేద విద్యార్ధులకు చదువును అందుబాటులో ఉంచి వారి ఉజ్వల భవిష్యత్‌కు బంగారు బాటలు వేసేలే ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని విద్యార్ధులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

# రాష్ట్రాభివృద్ధి బిజెపితోనే సాధ్యం



శృంగవరపుకోట, ఆగస్టు 8 ప్రభాతవార్త : ప్రదానమంత్రి మోదీ పరిపాలనలో దేశాభివృద్ధి చెందుతుందని అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి జరగాలంటే బిజెపి పార్టీతోనే సాధ్యమని జాతీయ యువ మోర్చ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వంశీయాదవ్ తెలిపారు. సోమవారం ఎస్.కోట నియోజకవర్గం బిజెపి పార్టీ కన్వీనర్ సి.హెచ్.ఆర్.కె.ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్.కోటలో భారీ బిజెపి పార్టీ యువ సంఘర్షణ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ వంశీయాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జరిగిన ర్యాలీ అనంతరం స్థానిక దేవిబొమ్మ జంక్షన్ వద్ద నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం బిజెపి ప్రభుత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని మోదీ సంక్షేమ పథకాలు పట్ల ప్రజలు మొగ్గ చూపుతున్నారన్నారు. రానున్న ఎన్నికలలో కేంద్రం లో మళ్ళీ బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని అలాగే రాష్ట్రంలో కూడా బిజెపి పార్టీ అధికా రంలోకి రావడం ఖాయమని ఆయన తెలిపారు. బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో యువ సంఘర్షణ ర్యాలీ కోఆర్డినేటర్ పరుశురాం, విశాఖ జిల్లా బిజెపి పార్టీ జనరల్ సెక్రటరీ దామోదర్‌యాదవ్, విశాఖ నార్త్‌కోఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం, ఎస్.కోట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఎస్.ఆర్. వి.రూపేష్, ఉపాధ్యక్షులు దాశరది, కిసాన్‌మోర్చ జనరల్ సెక్రటరీ సూర్య, ఎస్.కోట నియోజవర్గ బిజెపి పార్టీ అద్యక్షులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగఫలితమే స్వాతంత్ర్యం




బొబ్బిలి, ఆగస్టు 8 ప్రభాతవార్త : ఎందరో త్యాగమూర్తుల త్యాగ ఫలమే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని వారి త్యాగాలను మననం చేసుకోవాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. అజాద్‌కా అమృత్ మహోత్సవాలలో భాగంగా మండలంలో పారిది గ్రామ జిల్లాపరిషత్ హైస్కూల్‌లో హర్‌ఘర్ తరంగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ మనదేశానికి స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు వారి ప్రాణాలను ఫణంగా పెట్టి మనకు స్వాతంత్ర్యం చేకూర్చారని వారిని మనం ఎల్లప్పుడూ గుర్తు చేసుకోవాలని అన్నారు. దేశ ప్రజలందరూ దేశభక్తిని కలిగి ఉండాలని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు గడస్తున్న సందర్భంగా ప్రభుత్వం ప్రతీ ఇంటిపైన జాతీయజెండా ఎగురవేయాలని పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఒ శేషశైలజ, ఎంపిపి శంబంగి లక్ష్మి, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ, సర్పంచ్ ఉత్తరాపల్లి నాణేశ్వరి, ఎంపిటిసి, జడ్పీటీసీ సంకిలి శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఆంగ్లం మాట్లాడడం ఎలా!



రామభద్రపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త : స్థానిక శాఖా గ్రంథాలయంలో సోమవారం అజాద్ కా అమృత్ మహోత్సవ్ హర్ ఘర్ తరంగ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్ధులకు ఆంగ్లంలో మాట్లాడటం ఎలా? పోటీని ఫిజిక్స్ ఉపాధ్యాయులు మురళీధర్‌రావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 32 మంది విద్యార్ధినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఆగస్టు 15వ తేదీన బహుమతి ప్రదానం చేయడం జరుగుతుందన్నారు.ఎన్నో రకాల పుస్తకాలున్నాయని వాటిని నిరుద్యోగులైన విద్యార్థులు వినియోగించుకోవాలని లైబ్రరియన్ బి.సత్యవాణి తెలిపారు

# జోరువానలో సాగిన గడపగడపకు మన ప్రభుత్వం



పూసపాటిరేగ, ఆగస్టు 8 ప్రభాతవార్త : మండలంలోని కుమిలి గ్రామపంచాయతీలో జోను వాన సైతం లెక్క చేయకుండా ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పతివాడ అప్పలనాయుడు, ఎంపిపి మహంతి కల్యాణి, మండల నాయకులు సత్యనారాయణరాజు, మహంతి శ్రీనివాసరావు, మహంతి జనార్ధన్, ఆకుల మహలక్ష్మినాయుడు, సురేష్‌రెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో ఇద్దరు మృతి





వేపాడ, ఆగస్టు 8 ప్రభాతవార్త : విద్యుదాఘాతానికి గురై తల్లి కొడుకు మృతి చెందిన సంఘటన మండలంలోని కలకలం రేపింది. ఈ నెల 11న కూతురు పావని వివాహం జరగనుండగా ముందే ఆ ఇంట విషాదం అలుముకోవడంతో కుటుంబీకులందరూ కన్నీరు మున్నీరుగా రోదిస్తున్న సంఘటన చూపరులను సైతం కంటతడి పెట్టిస్తోంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. వేపాడ మండలం నల్లబిల్లి గ్రామానికి చెందిన రైతు కె.సత్యనారాయణ (50) సోమవారం ఉదయం వావిలపాడు జంక్షన్ సమీపంలో ఉన్న పొలంలో వ్యవసాయ విద్యుత మోటారు వేయడానికి వెళ్లాడు. ఈ క్రమంలో విద్యుస్తంభం స్టే వైర్ పట్టుకుని వెళ్ళినప్పుడు విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు. ఈ పరిస్థితుల్లో మోటారు వేయడానికి వెళ్ళిన కొడుకు ఎప్పటికీ రాకపోవడంతో తల్లి సింహాచలం (70 మోటారు వద్దకు వెళ్ళింది. అప్పటికే విద్యుదాఘాతానికి గురై మృతి చెంది అచేతనంగా పడి ఉన్న దృశ్యాన్ని చూసి అమాయకురాలైన సింహచలం కూడా కొడుకును పట్టుకుని లేపడానికి ప్రయత్నం చేయగా ఆమె కూడా విద్యుఘాతానికి గురై ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. పొలానికి వెళ్ళిన తల్లి కొడుకు ఇద్దరు రాకపోవడంతో కుటుంబ సభ్యులు కంగారు పడి సంఘటనా స్థలానికి వెళ్ళి చూడగా ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెంది ఉండటాన్ని చూసి కుటుంబీకులు గుండెలు బాదుకుంటూ కన్నీరుమున్నీరుగా విలపించారు. అయితే విద్యుదాఘాతంతో మృతి చెందినట్లు గుర్తించిన స్థానికులు విద్యుత్ స్తంభానికి వెళ్ళే సరఫరా నిలుపుదల చేయించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న వల్లంపూడి ఎస్.ఐ కె.రాజేష్ సంఘటనా స్థలానికి వెళ్ళి శవపంచనామా జరిపి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఎస.కోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆకట్టుకున్న హర్ ఘర్ కా తిరంగ ర్యాలీ




గరివిడి, ఆగస్టు 8 ప్రభాతవార్త : దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఇంటింటికి త్రివర్ణ పతాకం రెపరెపలాడాలన్న ఆశయంతో ప్రతి భారతీయుడు జాతీయ జెండానును చేతపట్టుకుని జాతి కీర్తిని పురవీధుల్లో ఇనుమడింప చేస్తుండటం ముదావహం. గరివిడికి చెందిన రెండు కళాశాలల్లో విద్యార్ధులు హర్ ఘర్ కా తిరంగ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాను చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఎస్.డి.ఎస్, ఎస్.ఆర్.జె. కళాశాలల విద్యార్థులు శ్రీ వేద జూనియర్ కళాశాల విద్యార్థులు గరివిడి పురవీధుల్లో బ్రహ్మాండమైన ర్యాలీ నిర్వహించి జాతీయాభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వజ్రోత్సవ ప్రాధాన్యతను, ప్రాముఖ్యతను కళాశాల యాజమాన్య ప్రతినిధులు వివరించారు. ర్యాలీలతో గరివిడి ప్రజలు ఒక్కసారిగా ఆకర్షితులయ్యారు. స్వతంత్ర్య భారతావనికి స్వేచ్ఛా వాయువులు సిబ్బంది 75 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా విద్యార్థులు చేసిన నినాదాలు ప్రజల్ని విశేషంగా ప్రభావితం చేశాయి. ఈ కార్యక్రమంలో శ్రీ వేద కళాశాల వ్యవస్థాపక, కరస్పాండెంట్ చుక్క రమేష్ నాయుడు, ఎస్.డిఎస్.ఎస్.,ఎస్.ఆర్.జె కళాశాల యాజమాన్య ప్రతినిధులు కమలాకర రావు, తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీల కౌమారదశ ఆరోగ్యం మీద అవగాహన కార్యక్రమం



విజయనగరం (ప్రభాత వార్త) : విజయనగరం ఎంవిజిఆర్ కళాశాలలో స్త్రీ కౌమారదశ ఆరోగ్యం మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామీణ ఆరోగ్య బంధం- ఇండియా స్థాపకురాలు కళ్లం కుమారి సుష్మ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. యుక్తవయస్సు ప్రారంభ దశ, రుతు చక్రం, వాటి లక్షణాల అంశాలపై అవగాహన కల్పించారు. మహిళల ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత, అందుబాటులో సకాలంలో ఆరోగ్య సంరక్షణ లేకపోవడం, యువతలో కొన్ని మహిళల ఆరోగ్య సమస్యల చుట్టూ సామాజిక కళంకం వంటి మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు మీద ప్రసంగించారు. అలాగే గోప్యత గురించి చింతించకుండా ప్రశ్నను వ్యక్తీకరించడానికీ, మూఢనమ్మకాలకు శాస్త్ర పరిజ్ఞానానికి మధ్య వారధిగా పని చేసే సాంకేతిక ఆవశ్యకతను ఉద్ఘాటించారు. డబ్ల్యుఏడబ్ల్యు యాప్ ద్వారా వయస్సు మరియు లక్షణాల ఆధారంగా స్త్రీల సమస్యలకు అనుభవజ్ఞులైన డాక్టర్‌ల సూచనలు, నెలసరి వివరాలను నమోదు చేసుకొని పీరియడ్ ట్రాకింగ్ ఉచితంగా చేసుకోవడం గురించి వివరించారు. ఈ యాప్ ద్వారా పంచుకునే సమాచారం అత్యంత సురక్షితంగా, రహస్యంగా ఉంచబడుతుందని హామీ ఇచ్చారు. ఎంవిజిఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వైఎంసి శేఖర్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన, బలమైన సమాజాన్ని నిర్మించడంలో మహిళల ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేశారు. ఎంవిజిఆర్ ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ డా.సారాహ్ కమలాకుమారి, ఎంపవర్మెంట్ సెల్ డిపార్ట్‌మెంట్ కోఆర్డినేటర్స్, ఎన్ఎస్ఎస్ పిఓ ఎన్.షణ్ముఖ్‌రావు, ఎన్ఎస్ఎస్ బాలిక విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

# అర్జీదారులకు సంతృప్తికరమైన సమాధానమివ్వాలి



విజయనగరం (ప్రభాత వార్త) : సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందనకు ప్రజల నుండి 153 వినతులు అందాయి. వీటిలో వైద్య శాఖకు 10, డిఆర్‌డిఎకు 24 అందగా రెవిన్యూకు సంబంధించి 113, ఇతర శాఖలకు చెందినవి 6 వినతులు అందాయని ముఖ్యంగా సదరం, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, గృహాల కోసం విజ్ఞప్తులు వచ్చాయి. ఈ వినతులు జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి గణపతిరావు, ఉప కలెక్టర్లు దొర, పద్మావతి స్వీకరించారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మట్లాడుతూ స్పందనకు 80 శాతం వరకు రీ ఓపెన్ అయిన దరఖాస్తులే వస్తున్నాయని, అర్జీదారులతో మాట్లాడి సంతృప్తికరమైన సమాధానం ఇవ్వాలని సూచించారు. ఏ ఒక్క స్పందన దరఖాస్తు కూడా గడువు దాటి ఉండకుండా చూడాలని అన్నారు. అధికారులు స్పందన లాగిన్‌లో స్వయంగా వినతులు పరిశీలించి, సమాధానం నాణ్యత ఉండేలా పరిష్కారం చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాల ప్రగతి వేగం పెంచాలని అధికారులకు సూచించారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్న శకటాలపై శ్రద్ధ పెట్టి ఆకర్షణీయంగా తయారు చేయాలన్నారు. 14 మందిలో ఏడుగురు క్రీడాకారులు సౌత్ జోన్‌కు ఎంపిక కాగా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఇఓ, సెట్విజ్, విజయకుమార్ చీఫ్ కోచ్ పి.అప్పలనాయుడు, వికలాంగుల శాఖ ఎడి జగదీష్, కోచ్ శివ తదితరులు పాల్గొన్నారు.

